


9వ పేజీలో...

## తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 22, అక్టోబర్ 2025 16 పేజీలు





నేటి నుండి కాళేశ్వరంలో కార్తీక శోభ..

-శివకేశవులకు ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం

-నెల రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు

-ఆలయంలో లక్ష బిల్వార్చనలు ప్రత్యేకం..

-శివనామస్మరణతో మారు మోగనున్న కాళేశ్వరాలయం..

16 లో..

# కార్తీకం.. కమనీయం

**మహదేవపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

శివకేశవులకు ప్రీతిపాత్రమైన మాసం కార్తీకమాసం. ఈసందర్భంగా భక్తులు నెల రోజుల పాటు పలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో నేటి నుండి కార్తీక శోభ సంతరించనుంది. కార్తీక మాసం సందర్భంగా లక్ష బిల్వార్చన పూజలు ప్రత్యేకంగా నిలుస్తాయి. కార్తీక మాసంలో భక్తులకు త్రివేణి సంఘమ గోదావరి నది స్నానం పుణ్యఫలంగా భావిస్తారని అందుకుగాను భక్తులు కార్తీక మాసంలో సుదూర ప్రాంతాల నుండి భక్తులు స్వామి వారి దర్శనానికి, త్రివేణి సంఘమ గోదావరి నది స్నానానికి వస్తుంటారని తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయ అధికారులు భక్తులు సుదూర ప్రాంతాల నుండి స్వామి వారిని దర్శించుకుంటారని భావించి ముందస్తుగా ఏర్పాట్లను చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీపావళి తరువాతి రోజు నుంచే కార్తీక మాసం మొదలవుతుందని, శివకేశవులకు ప్రత్యేక ఆరాధన సమయంగా హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్ర మాసంగా పరిగణించబడుతుందని




2 లో..

# స్థానిక సంస్థల ఎన్నికలపై వీడని.. సందిగ్ధత

- 26న క్యాబినెట్ మీటింగ్‌తో తేలనున్న ఎన్నికల భవితవ్యం
- ప్రభుత్వానికి హైకోర్టు తీర్పే శిరోధార్యమా...?
- పాత రిజర్వేషన్లపై ప్రభుత్వ చూపు

**చిట్యాల, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కాలం కలిసి రావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ అమలు అయ్యే విధంగా లేదని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పార్లమెంటు, శాసన మండలిలలలో ఏకాభిప్రాయంతో బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇంతవరకు బాగానే ఉంది. అయితే బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు అడ్డంకిగా ఉన్న 2018 పంచాయతీరాజ్ చట్టంలోని 285(ఎ) నిబంధనను సవరిస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు గవర్నర్ ఆమోదించాల్సి ఉంది. అయితే



2 లో..

# 24న భారత్ బంద్‌ను.. విజయవంతం చేయండి

## మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి అధికార ప్రతినిధి అభయ్

**ములుగు క్రైం బ్యూరో, అక్టోబర్ 20 (ప్రభాతవార్త)**

కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ యుద్ధాన్ని కొనసాగిస్తూ తమ పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులను, కార్యకర్తలను హత్య చేయడాన్ని వ్యతిరేకిస్తూ అక్టోబర్ 18 నుండి 23వ తేదీ వరకు నిరసన వారోత్సవాన్ని పాటించి 24వ తేదీన దేశవ్యాప్తంగా బంద్ పాటించి విజయవంతం చేయాలని మావోయిస్టు పార్టీ కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పత్రికలకు విడుదల చేసిన లేఖలో కోరారు. నారాయణపూర్ జిల్లాలోని మాడ్, బీజపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్, కర్రెగుట్టలు, సుక్మా, ఒడిశాలోని పశ్చిమ సింగ్ భూమ్ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐదు నెలల పాటు కగార్ యుద్ధాన్ని నిలిపివేయాలి డిమాండ్ చేస్తూ

# స్థానిక సంస్థల ఎన్నికలపై వీడని సందిగ్ధత

(మొదటి పేజీ తరువాయి..)

గవర్నర్ బిల్లుకు సానుకూలంగా స్పందించకుండా, రాష్ట్రపతి పరిశీలన కోసం పంపారు. తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్ల పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఛాన్స్ లేదని లీగల్ చెబుతున్నారు. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందు ఉన్న ఈ రెండు ఆప్షన్లు ఉన్నాయి. అయితే పాత రిజర్వేషన్ల ను అనుసరించి, ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లను అమలుపరుస్తూ వెళ్లాలని, వెళితే ఎదురయ్యే పరిస్థితులను ఈనెల 26న జరిగే క్యాబినెట్ మీటింగ్ లో సాధ్యా ఆసాధ్యాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈలోగా హైకోర్టు ప్రభుత్వానికి ఇచ్చిన గడువు ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై, ఎన్నికల సంఘం, ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశాలు మెండుగా ఉన్నట్లు భావిస్తున్నారు. అయితే 9వ షెడ్యూల్ అనుసరించి ఎన్నికలకు వెళ్లే ఆలోచనను వెనక్కి తీసుకొని 50 శాతం లోపు రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం, రెండవది రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లుపై తుది నిర్ణయం తీసుకునే వరకు ఎదురుచూడడం తప్ప వేరే ఆప్షన్లు లేవని స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 2018 పంచాయతీ రాజ్ చట్టంలోని 285(ఎ) నిబంధనను సవరిస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపే అవకాశాలు లేవని తేల్చి చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు హైకోర్టు ఇచ్చిన గడువు ముగుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ చేపట్టాల్సి ఉంటుంది. ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాలలో, మండలాలలో తీవ్ర స్థాయిలో సమస్యలు పేరుకుపోయి అధికారులపై తీవ్ర భారం పడుతుంది. ఈ నేపథ్యం లో ప్రభుత్వం తీసుకొచ్చిన 42 శాతం రిజర్వేషన్ల గందరగోళం ప్రభుత్వానికి సంకటనగా మారింది. ప్రజా పాలన సౌకర్యార్థం ఎన్నికలు నిర్వహించాల్సిందేనని ప్రతిపక్ష పార్టీలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఈనెల 18న జరిగిన బీసీ బంద్ లో బిజెపి పార్టీ సహ అన్ని పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు బందులో పాల్గొనడం తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈనెల 26న ప్రభుత్వం ఏర్పాటు చేసే క్యాబినెట్ సమావేశంలో ఎన్నికల నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల అంచనా...!?

# 24న భారత్ బంద్‌ను విజయవంతం చెయ్యండి

(మొదటి పేజీ తరువాయి..)

దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 11వ తేదీన గరియబంద్ జిల్లాలోని బాలుడిగ్గీ అటవీప్రాంతన్ని చుట్టుముట్టి దాడిని నిర్వహించి పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మోడెం బాలకృష్ణ అలియాస్ మనోజ్, ఒరిస్సా రాష్ట్ర కమిటీ సభ్యుడు విజయ్ ఆలియాస్ చంద్రహాస్ లతోపాటు మరో పది మందిని హత్య చేశారని తెలిపారు. సెప్టెంబర్ 11 20 మధ్యన కేంద్రం ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోస, కట్టా రామచంద్ర రెడ్డి అలియాస్ రాజులను రాయపూర్, బిలాస్ పూర్ పట్టణాలలో అరెస్ట్ చేసి చిత్రహింసలకు గురిచేసి సెప్టెంబర్ 24 నారాయణ్ పూర్ జిల్లా మాడ్ అడవులలో హతమార్చారని తెలిపారు. కోస రాజు ఇద్దరినీ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఉద్యమ నిర్మాణం కోసం నిరాయుదుగా పట్టణాల్లో ఉండి పనిచేస్తున్న వారిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశ పెట్టకుండా నిరాయుధులను చేసి బూటకపు ఎన్కౌంటర్లో హత్య చేశారని ఆరోపించారు. సెప్టెంబర్ 12వ తేదీన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు విజయ్ ఆర్ కె వి డివిజనల్ కమిటీ కార్యదర్శి లోకేష్ లను నిరాయుదులుగా పట్టుకొని బూటకపు ఎన్ కౌంటర్ లో హతమార్చారన్నారు. ఝార్ఖండ్ రాష్ట్రంలోని ఝార్ఖండ్ ముక్తి మోర్చ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి హజారీబాద్ జిల్లాలో 14వ తేదీన కేంద్ర కమిటీ సభ్యుడు అనూస్ అలియాస్ సహదేవ్ స్వరణ్, తూర్పు బీహార్ ఈశాన్య ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడు రఘునాథ్ హేబ్రంతోపాటు మరో ఇద్దరిని హత్య చేశారని తెలిపారు. ఈ హత్యలకు వ్యతిరేకంగా నిరసన వారాన్ని దేశవ్యాప్త బందును పాటించాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్ పేరుతో గత 22 నెలలలో దేశవ్యాప్తంగా 700 మందికిపైగా విప్లవకారులను ప్రభుత్వాలు ఎన్కౌంటర్ల పేరుతో హతమార్చారని వెల్లడించారు. మిగిలిన కేంద్ర కమిటీ సభ్యులను వివిధ రాష్ట్రాల్లో విప్లవ ఉద్యమానికి నాయకత్వం వస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యులను పి ఎల్ జి ఏ సైన్యాన్ని మార్చి 31 2026 నాటికి నిర్మూలిస్తామని దేశ ప్రధానమంత్రి, కేంద్ర హోం మంత్రి, బిజెపి పాలిత ముఖ్యమంత్రులు, రాష్ట్ర హోం మంత్రులు పదేపదే బహిరంగంగా బెదిరింపు ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఈ దేశంలోని దోపిడీ వర్గాలు రాసుకున్న రాజ్యాంగాన్ని సైతం ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్న వారిపై అర్బన్ నక్సల్స్ ముద్ర వేసి అంతం చేసే ఫాసిస్ట్ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఖజరహో దేవాలయంలో ధ్వసమైన విష్ణు విగ్రహాన్ని పునరుద్ధరించాలని వేసిన పిటిషన్ పై అక్టోబర్ 6వ తేదీన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీ అర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలియజేస్తున్నానే పేరుతో హిందుత్వ భావజాల న్యాయవాది ఒకరు ఆయనపై బూటుని విసిరాడని పేర్కొన్నారు. హర్యానాలోని హిందూ ఫాసిస్టు ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులను వేధిస్తోందని, ఈ వేధింపులను తట్టుకోలేక ఆ రాష్ట్రంలో అదనపు డీజీపీ పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ రెండు ఘటనలు రానున్న రోజుల్లో దళితులు, ఆదివాసీలు వెనకబడిన తరగతులకు చెందిన ఉద్యోగులపై, ఉన్నత అధికారులపై హిందుత్వం మతోన్మాదులవాదులు దాడులు చేస్తారనే దానికి సంకేతమని వెల్లడించారు.

# జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్‌లో ..కలప మాఫియా

**విచారణకు ఆదేశించిన భద్రాద్రి కొత్తగూడెం డిఎఫ్ఓ కిష్టా గౌడ్ ..**

**గుండెపుడి బీట్ లో టాస్క్ ఫోర్స్ డిఆర్ఓ సలూజ తనిఖీలు**

**"వార్త" కథనాలకు స్పందన**

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 21: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలోని గుండెపుడి, నల్లబండబోడు బీట్ అటవీ ప్రాంతాల్లో కొద్ది కాలంగా కలప మాఫియా హల్చల్ చేస్తుంది. ఆ ప్రాంతాల్లోని వాగులు, వంకలు, అడవిలో ఉన్న చెట్లను రంపాలతో కోసి కలపను దొంగలు దర్జాగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. కాకర్ల గ్రామ సమీపంలోని పాలగుట్ట ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా కలప బెరడు తీసేందుకు కార్ఖానా కూడా ఏర్పాటు చేశారు. ఇందుకు అక్రమార్కులు ఆ ప్రాంతంలోని జామాయిల్, సుబాబుల్ తోటలను కొనుగోలు చేసి ఓ పథకం ప్రకారం వ్యాపారం చేస్తుంటారు. దీన్ని అడ్డుగా పెట్టుకొని అడవి భూములు, రెవెన్యూ భూములు, బంజర భూముల్లోని రకరకాల చెట్లను రంపాలతో కోసి ముక్కలు చేసి కార్ఖానా ప్రాంతంలో బెరడు తీస్తున్నారు. ఆ తర్వాత జామాయిల్, సుబాబుల్ లారీ లోడులో బయటకు కనిపించకుండా దూరప్రాంతాలకు అక్రమ కలపను తరలిస్తున్నారు. ఇదిలా ఉండగా గుండెపుడి బీట్ లోని ఎన్నో ఏళ్ల నాటి జామాయిల్ ప్లాంటేషన్లో గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను నరికి విలువైన కలపను తరలించారు. గ్రామస్తులు అటవీశాఖకు సమాచారం కూడా ఇచ్చారు. దాదాపు నెలరోజుల కాలానికి పైగా జూలూరుపాడు అటవీ రేంజ్ గుండెపుడి, నల్లబండబోడు బీట్ అటవీ ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న కలప మాఫియా గురించి "వార్త" దినపత్రిక వరుస కథనాలతో వెలుగులోకి తీసుకొచ్చింది. ఈనెల 11వ తేదీన "అటవీశాఖ నీడలో రంపాల మోత," ఈనెల 12న "మంచి చెట్టు కంటికి కనిపిస్తే ఖతం", 17వ తేదీన "కలప మాఫియాకు సహకరిస్తున్నదెవరు"... అనే శీర్షికలతో అడవిలో అక్రమాలపై వార్తలను ప్రచురించడం జరిగింది. తక్షణమే స్పందించిన అటవీశాఖ జిల్లా అధికారి కిష్టా గౌడ్ కలప మాఫియా అక్రమాలపై విచారణకు ఆదేశించారు. ఈ మేరకు అటవీశాఖ టాస్క్ ఫోర్స్ డిఆర్ఓ సలూజ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సెక్షన్, బీట్ ఆఫీసర్లు ప్రసాద్, లోకనాథం, రాఘవ, రాములు, సిబ్బంది మంగళవారం గుండెపుడి బీట్లోని జామాయిల్ ప్లాంటేషన్లో అక్రమాల పరిశీలన, తనిఖీ చేశారు. ఎన్నో ఏళ్ల నాటి ప్లాంటేషన్ లోని చెట్లను నరికినట్టు గుర్తించారు. ఆ తర్వాత అక్రమార్కులు అనంతరం గ్రామ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా రహస్యంగా నిల్వ చేసిన కలపను కూడా స్వాధీనం చేసుకున్నారు. విచారణ నివేదికను జిల్లా అధికారులకు సమర్పించనున్నట్లు డిఆర్ఓ సలూజ ఈ సందర్భంగా తెలిపారు. అయితే గుండెపుడి బీట్ అటవీ ప్రాంతంలోని జామాయిల్ ప్లాంటేషన్లలో చాలా కాలంగా అక్రమార్కులు జామాయిల్ చెట్లను నరికి కలపను తరలిస్తున్నారని ఆ ప్రాంత ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. అటవీశాఖకు చెందిన కొందరు అధికారులు కూడా అక్రమార్కులతో కుమ్మక్కు య్యారని ఆరోపిస్తున్నారు. ఈనేపద్యంలోనే మిగిలిన ప్లాంటేషన్లలో కూడా విచారణ జరిగితే వాస్తవాలు వెలుగు చూసేవని, కానీ మిగిలిన ప్లాంటేషన్ల అక్రమాలను గురించి పట్టించుకోవడం పట్ల పలు విమర్శలు తలెత్తుతున్నాయి. అటవీశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి కలప మాఫియాను నియంత్రించ డంతోపాటు, బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# అయోడైజ్డ్ లవణాన్ని వాడుదాం...

**అయోడిన్ సూక్ష్మ పోషకం ఆహారంలో చాలా అవసరం**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి భాయి**

**నేడు ప్రపంచ అయోడిన్ రుగ్మతుల నివారణ దినోత్సవం**

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 20(ప్రభాతవార్త) అయోడిన్ సూక్ష్మ పోషకం ఆహారంలో చాలా అవసరమని,అయోడైజ్డ్ లవణాన్ని వాడుదామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి అన్నారు. మంగళవారం ప్రపంచ అయోడిన్ ప్రపంచ లోప నివారణ దినోత్సవంఖి సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి మాట్లాడుతూ... అయోడిన్ సూక్ష్మ పోషక అవసరత గురించి కీలక విషయాలను వివరించారు. అయోడిన్ కలిపిన ఉప్పు ఆరోగ్యానికి మంచిది. అయోడిన్ లోపం వల్ల గాయిటర్ (మెడ ఉబ్బరం), మానసిక మందగమనము (బుద్ధి తగ్గిపోవడం), బలహీనత, అలసట, గర్భిణీ స్త్రీలలో మృతశిశువు పుట్టడం, పుట్టిన పిల్లల్లో వికలాంగత ఏర్పడుతుంది. మెదడు అభివృద్ధికి, మానసిక, శారీరక ఎదుగుదలకు, రోగనిరోధక శక్తిని పెంచుటకు, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన పిల్లల్ని కనడానికి అయోడిన్ అవసరం వుంటుంది. కావున ఎప్పుడూ అయోడిన్ కలిగిన ప్యాకెట్ ఉప్పు (15 పీపీఎం) మాత్రమే వాడాలి. ఉప్పు ప్యాకెట్‌పై ఖీఅయోడైజ్డ్ సాల్ట్ ఖీ అని ఉంటేనే వాడాలి. అయోడిన్ గాలి, తడి,సూర్యరశ్మి తగిలినా ఇగిరిపోతుంది కాబట్టి ఉప్పును సరిగ్గా కప్పి పెట్టాలి. వంటలో ఉప్పును చివరగా వేయడం వల్ల తినే ఆహారం లోకి శరీరంలో అయోడిన్ లోపాన్ని నివారిస్తుంది. జిల్లాలో ఆశా కార్యకర్తల వద్ద సాల్ట్ టెస్టింగ్ కిట్స్ ను అందుబాటులో వుంచామని, కిరాణా షాప్ లు, హౌస్ హోల్డ్ వినియోగదారులు వాడుతున్న ఉప్పులో అయోడిన్ శాతాన్ని పరీక్షి ంచి తగు జాగ్రత్తలు చెప్పాలని, అయోడిన్ ఉప్పు పట్ల ప్రజలకు ఆరోగ్య విద్యను అందిస్తున్నామని, ఈ వారం రోజుల పాటు అయోడిన్ లోప రుగ్మతల నివారణ పట్ల అవగాహన కల్పిస్తామని, అయోడిన్ లోప రుగ్మతల నివారణ మనందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు డి.ఎం.హెచ్.ఓ. (లెప్రసి అండ్ ఎయిడ్స్) డా.వెంకటరమణ, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డా.రామారావు, ప్రోగ్రాం ఆఫీసర్ డా.భాస్కర్ నాయక్ తదితరులు మాట్లాడారు.

# సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఈనెల 25తో ముగియనున్న సర్వే**



ఖమ్మం, అక్టోబర్ 21, ప్రభాతవార్త: తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో తెలంగాణాలోని వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వ తేదీతో ముగుస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in/telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కం అశోక్**

**-కట్కం అశోక్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో రక్తదానం నిర్వహణ**

మహదేవపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త



రక్తదానం ప్రాణదానంతో సమానమని సీనీయర్ కాంగ్రెస్ నాయకులు కట్కం అశోక్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్పీ పోలీసు కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. కాగా అట్టి కార్యక్రమంలో కట్కం అశోక్ పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈమేరకు అందుకు సంబంధించిన పత్రాన్ని ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బుర్రి శివరాజు, మాజీ ఉపసర్పంచ్ మోతె సాంభయ్య, బెగులూర్, బొమ్మాపూర్ యువకులు ఆకుల శ్రీధర్, బుర్రి మహేందర్, కళ్యాణ్, కారు హరీష్, ప్రవీణ్, పాలే రాజేందర్, వెంకటేష్, సుద్దాల పవన్ కళ్యాణ్, అరిగెల సతీష్, ఎస్‌డి అజమత్, పల్లం అంజి, బూతం రాజబాపు తదితరులు పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## బోలెరో ఢీకొని ఇద్దరికీ గాయాలు..

మహదేవపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన షేక్ మజీద్, షకీరా బిగ్ అనేవారు బైక్‌పై కాటారం వెళ్తుండగా మార్గమధ్యలో బెగులూర్ వద్ద ఎదురెదురుగా బోలేరో వాహనం అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ రాంగ్ రూట్‌లో వచ్చి మజీద్ వాహనాన్ని ఎలికేశ్వరం గ్రామానికి చెందిన రాళ్ళబండి సుధాకర్ ఢీకొట్టడంతో రక్త గాయాలు అయినట్లు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు. దీంతో ఎస్‌కే రఫీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

## నాణ్యమైన ఉప్పునే వాడుకోవాలి

**-అయోడిన్ ఉప్పుతో కలిగే లాభ నష్టాలను వివరించిన డాక్టర్ కళ్యాణి**

**-గ్రామాల్లో ఉప్పు వాడకం పట్ల అవగాహన**

మహదేవపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు టీ.కళ్యాణి మహాదేవపూర్, పలిమెల మండలాలలోని ఆయా గ్రామాలను సందర్శించారు. గ్లోబల్ అయోడిన్ లోపం రుగ్మతల నివారణ రోజును పురస్కరించుకొని అంబటిపల్లి గ్రామస్తులకు ఉప్పు వాడడం వలన కలిగే లాభ నష్టాలపై వివరించారు. వారు మాట్లాడుతూ..నాణ్యమైన అయోడిన్ ఉప్పు వాడకపోవడం వలన థైరాయిడ్ గ్రంధి వాపుతో పెద్దదిగా మారడం జరుగుతుందని, దీనివలన ఆటో ఇమ్యునో వ్యాధులు, థైరాయిడ్ గ్రంధంలో గడ్డలు ఏర్పడతాయని, గాయిటర్ నొప్పిలేకుండా ఉంటుందని వారు అన్నారు. గర్భం దాల్చిన సమయంలో మహిళలు అయోడిన్ ఉప్పు తినకపోవడం వలన పుట్టబోయే పిల్లలు బుద్ధ మాంద్యంతో సంతానం కలుగుతారని, పిల్లలు ఎదిగే సమయంలో మెదడు ఎదుగుదల మందగిస్తుందని అన్నారు. కావున ఉప్పు వాడే ముందు అయోడిన్ ఉప్పు పైన సూర్యుడి బొమ్మ కలిగి ఉన్న ఉప్పుని వాడాలని సూచించారు. ఉప్పు అధిక శాతం వాడడం వలన రక్తపోటు సమస్యలు సంభవిస్తాయని అన్నారు. అయోడిన్ ఉప్పును వాడి ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ వి.సోనాజీ, హెచ్‌ఏ కే.సత్యనారాయణ, కే.మరియా, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కేయూ టీటీ రన్నర్‌గా కేయూ ఇంజనీరింగ్ జట్టు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 21 ప్రభాతవార్త :



హసన్‌పర్తి కిట్స్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన కేయూ పురుషుల ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్ పోటీల్లో కేయూ కో ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. కేయూ ఇంజనీరింగ్ విద్యార్థులు బి.చందన్, ధరావత్ రాజేశ్వర్, ఎనగందుల రవికిరణ్‌ల జట్టు టేబుల్ టెన్నిస్(టీటీ)లో అత్యుత్తమ ప్రతిభ చూపి వర్సిటీ స్థాయిలో రన్నర్‌గా నిలిచారు. జట్టు సభ్యులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ, కళాశాల సూపరింటెండెంట్ బోల్నేపాక ప్రభాకర్, పీడీ శ్రీధర్‌రెడ్డి మంగళవారం కళాశాలలోని ట్రోఫీని అందచేసి అభినందనలు తవలిపారు. కేయూ పరిధిలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం ఆదిలాబాద్ జిల్లాలోని 36జట్టు టెన్నిస్‌లో పోటీపడగా కేయూ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులు రన్నర్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ రమణ తెలిపారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**-అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



ప్రజల ధన, మాన ప్రాణ రక్షణలో అహర్నిశలు కృషిచేస్తూ విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ 1959అక్టోబర్ 21న సిఆర్‌పిఎస్ ఎస్సై కరమ్‌సింగ్ నాయకత్వంలో 20మంది భారత జవాన్లను లడక్ ప్రాంతంలో చైనా ఆర్మి దొంగదాడి చేసి 10మంది జవాన్లను హతమార్చిందని నాటి నుండి దేశవ్యాప్తంగా విది నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరిస్తూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ఐదుగురు వీరమరణం పొందారని వారి త్యాగాన్ని స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా పోలీస్ శాఖ ఎదురు నిలబడి పోరాడడం జరుగుతుందని, వారి సేవలు చిరస్మరణీయం అన్నారు. మరణించిన పోలీసు కుటుంబాల సంక్షేమం, ఆర్థిక పరమైన ప్రయోజనాలు అందించడమే పోలీస్ అమరవీరులకు అందించే నిజమైన నివాళి అన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ అక్టోబర్ 21నుండి 31వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, కృష్ణకిషోర్, గంధ్రాతి మోహన్, ఏ.ఆర్ డిఎస్పిలు శ్రీనివాస్, విజయ ప్రతాప్, సీఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు, అధికారులు, పాల్గొన్నారు.

## నేటి నుండి రామప్పలో కార్తీక మాసోత్సవాలు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ;

పాలంపేట గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం రామప్ప దేవాలయంలో నేటి నుండి కార్తీక మాసోత్సవ పూజలు అత్యంత ఘనంగా జరుగుతాయని ఈవో బిల్లా శ్రీనివాస్ తెలిపారు 20 10 2025 బుధవారం నుండి 20 11 2025 గురువారం వరకు నెల రోజులపాటు శ్రీ రామలింగేశ్వర స్వామి కి ఈ మాసంలో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహిస్తామని ఈవో తెలిపారు ఈ మాసంలో అభిషేకములు చేయించుకునేవారు 1116 రూపాయలు చెల్లించి రసీదు పొందినచో నెల రోజులపాటు అట్టి వారి పేరుతో అభిషేకములు పూజలు స్వామివారికి చేయిస్తామని అన్నారు అలాగే 1116 చెల్లించిన వారికి స్వామి వారి ప్రసాదంతో పాటు శేష వస్త్రములు అందిస్తామని ఈవో పేర్కొన్నారు

## 'వార్త' వరుస కథనాలతో స్పందించిన అధికారులు..!

**-తాడిచర్ల హెచ్‌పి బంకులో జిల్లా అధికారుల తనిఖీలు..**

మల్హర్‌రావు, అక్టోబర్ 21, ప్రభాతవార్త



మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచెర్లలోని ప్రశాంతి హెచ్‌పి పెట్రోల్ బంకులో మంగళవారం జిల్లా డిసిఎస్‌ఓ ఆదేశాల మేరకు జిల్లా లీగల్ మెట్రాలజీ, హెచ్‌పి పెట్రోలియం సేల్స్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇటివల పెట్రోల్ బంకులో ఓ వినియోగదారుడు తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ కొట్టించేందుకు తాడిచెర్ల ప్రశాంతి హెచ్‌పి బంకులోకి వెళ్లగా సిబ్బంది ట్యాంపరింగ్ చేస్తూ దొరికిపోవడంతో పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. ఈ విషయంపై 'వార్త' దినపత్రిక వరుస కథనాలు ప్రచురితం చేసిన విషయం తెలిసిందే. కాగా స్పందించిన అధికారులు బంకుల్లో పెట్రోల్ నాణ్యత, తూనికలు, ఉచిత సౌకర్యాలైన గాలిపంపు, మంచినీరు, టాయిలెట్స్ తదితర వాటిని తనిఖీ చేసినట్లు తెలిపారు. పూర్తి నివేదికను డిసిఎస్‌ఓకు అందజేయనున్నట్లు వెల్లడించారు. అధికారుల తనిఖీని ముందస్తుగా తెలుసుకున్న నిర్వాహకులు గతంలో అందుబాటులో లేని మంచినీటి వసతి, ఉచిత గాలి, మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు వచ్చినప్పుడే కాకుండా అన్ని రోజులలో వినియోగదారులకు కనీస సౌకర్యాలు అందించాలని పలువురు వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అడవి దున్న దాడి

**మేకల కాపరి మృతి**

కొత్తగూడ, అక్టోబర్ 21, ప్రభాత వా



అడవి దున్న దాడిలో మేకల కాపరి మృతి చెందిన సంఘటన మండలంలోని కార్లాయి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన మేకల కాపరి కల్తీ గోవింద్ (50) గోవింద్ ఈనెల 18న మేకలు కాయడానికి సమీప అటవీ ప్రాంతానికి వెళ్లి తిరిగి రాలేదు. రెండు రోజుల తర్వాత గ్రామ స్థులు గాలింపు జరపగా, అటవీ ప్రాంతంలో కుళ్లిపో యిన మృతదేహం కనిపించింది. శవం పక్కనే అడవి దున్న పిల్ల మృతదేహం కూడా కనిపించడంతో పలు అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. చనిపోయిన అడవి దున్న దూడ నోటి వద్ద నురగ ఉండటంతో పాము కాటుకు మృతి చెందినట్లు ఊహిస్తున్నారు. దూడ మృతి చూసేందుకు వెళ్లిన గోవింద్ పై కోపంతో తల్లి అడవి బర్రె దాడి చేసి ఉండవచ్చుని గ్రామస్థులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై రాజ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

కాటారం వార్త

## మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుదాం

**-మిషన్ పరివర్తన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్**

కాటారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో మాదకద్రవ్య రహిత జిల్లాగా మారేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చర్యలు ముమ్మరం అవుతున్నాయి. జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి ఆదేశాల మేరకు "మిషన్ పరివర్తన్" కార్యక్రమాన్ని మంగళవారం కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిషన్ పరివర్తన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్ మాట్లాడుతూ..మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోందని తెలిపారు. మన అందరి భాగస్వామ్యంతోనే మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు. ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలపై వివరించారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరిగితే వెంటనే 100, 14446, 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తదుపరి మహిళ సాధికారత సిబ్బంది అనూష "బేటీ బచావో – బేటీ పడావో" కార్యక్రమం గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, బాలికల రక్షణ, విద్యా ప్రాముఖ్యత, మహిళా సాధికారతపై చర్చించారు. ఈ సందర్భంగా అందరూ కలసి మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేసి, "మనం మారుదాం – సమాజాన్ని మార్చుదాం" అనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయం

**-కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య**

కాటారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..అమరులు అయినా పోలీసులకు నివాళులు అర్పిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూ ప్రజాస్వామ్య రక్షణ కోసం అంకిత భావంతో పనిచేస్తూ విధినిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసుల త్యాగం వెలకట్టలేనిది అని అన్నారు. రక్త దానం అనేది ప్రాణ దానం లాంటిది అని అన్నారు. పేషంట్లకు అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉంటే ఎట్టి పరిస్థితులలో అయినా రక్త దానం చేసి ప్రాణాన్ని నిలబెట్టవచ్చు అని ఈ సందర్భంగా తెలియజేశారు. రక్త దానం చేసిన వారిని కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సీఐ నాగార్జున రావు, ఎస్ఐ శ్రీనివాస్‌లు ప్రత్యేకంగా అభినందించారు. రక్త దానము చేసినా వారిలో కాటారం మాజీ ఎంపీపీ పంతకని సమ్మయ్య, ఓంసింగ్ నాయక్, భూపెల్లి రాజు, ఆత్మకూరి కుమార్ యాదవ్, కొండగొర్ల రాంనారాయణ, నాగుల శ్రీనివాస్ రెడ్డి, మరపాక రాజేంద్ర ప్రసాద్, గోమాస మధు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలతో క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు

**-యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**-క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో గొప్పస్థాయికి ఎదుగాలి**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

కాటారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



గ్రామీణ స్థాయిలో నిర్వహించే టోర్నమెంట్‌లతో క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మండలం శంకరంపల్లి గ్రామంలో నిర్వహించిన ఛాంపియన్ ట్రోఫి సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒకప్పుడు ప్రపంచ స్థాయిలో నిర్వహించే క్రీడలు ఈనాడు గ్రామాల్లో ఆడుతున్నారంటే ఎంతో అభివృద్ధి చెందామని, సంతోషపడాలో లేక యువత చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్‌ను అంధకారం చేసుకుంటున్నారని భాదపడాలో అర్థం కావడం లేదన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్‌తోనే యువత చెడు మార్గాలు తొక్కుతున్నారని, సెల్‌ఫోన్‌లతో ఎంత మంచి జరుగుతుందో అంతే చెడు ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా గంజాయిలాంటి మత్తు పదార్థాలకు అలవాటుపడుతున్నారని, పూర్వం పెద్దలు మాత్రమే గంజాయి సేవించేవారని వినేవారమే కానీ ఏనాడు చూడలేదని, కానీ ఈనాడు యువత గంజాయి మత్తుకు అలవాటు పడుతున్నారని, ఇటీవల రామగిరి మండలంలో జరిగిన ఓ సంఘటన తనను చాలా బాధింపజేసిందన్నారు. మంథని తరహాలోనే శంకరంపల్లిలో ప్రతి ఏటా ఎవరి సాయం లేకున్నా క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమని, ఈ క్రీడలకు బహుమతులు అందజేసిన కామిడి ప్రమోద్‌ను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. గ్రామాల్లోని క్రీడాకారులు మండల, జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదుగాలని ఆకాంక్షి స్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్, వూర వెంకటేశ్వరరావు, కొండగొర్ల వెంకటస్వామి, అయిలి రాజబాపు, నరివేద్ది శ్రీనివాస్, జక్కు శ్రవణ్ కుమార్, ఉప్పు సంతోష్, వంగల రాజేంద్రచారీ, కొండపర్తి రమేష్, రామిళ్ల రాజబాపు, బండం లక్ష్మారెడ్డి, కాటారపు రాజమౌళి, అత్కూరి బాలరాజు, చకినాల ప్రశాంత్, కుసుమ బాణయ్య, కొండపర్తి మురారి, తూటి మనోహర్, గాజుల విక్రమ్ కుమార్, కామిడి ప్రమోద్, జిముడా వంశీ, జిముడా సమ్మయ్య, జాగిరి మహేష్, ఆత్కూరి శంకర్, జావీద్ ఖాన్, తుల్సేగారి దేవేందర్, మహేష్, జనుగాం రాజబాపు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి విక్రమ్

కాటారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం రక్తదానం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని యువజన కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్ రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ చేతుల మీదగా సర్టిఫికేట్ అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ..ఈ దేశానికి పోలీసుల సేవలు మరువలేనివి అని, దేశం, రాష్ట్రంలో రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎంతో మంది పోలీసులు విధినిర్వహణలో ప్రాణాలను విడిచారని, వారికి ఇవేమా ఘనా నివాళులు అని తెలిపారు. ఈ రక్తదానం ద్వారా అయిన పోలీస్ అమరవీరులకు రుణం తీర్చుకునే భాగ్యం కలిగిందని భావోద్వేగాన్నీ వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మంత్రి ప్రవీణ్, దుర్గం రంజిత్, అజహార్, చరణ్, రాకేష్ పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ అమరుల కుటుంబాలకు అండగా ఉంటుంది

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**-పోలీసు అమరవీరులు దేశానికి చేసిన సేవ అనితర సాధ్యం**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ఘనంగా పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం..**

**-పోలీస్ అమరులకు నివాళులర్పించిన పోలీసులు**

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్మృతి పరేడ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. జిల్లా పోలీస్ అధికారి కిరణ్ ఖరే నేతృత్వంలో కార్యక్రమం విజయవంతంగా సాగింది. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 191 మంది పోలీసు అమరవీరుల పేర్లను జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ గౌరవంగా చదివి వినిపించారు. అనంతరం స్మృతి పరేడ్ నిర్వహించబడింది. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..దేశానికి సేవ చేస్తూ ప్రాణత్యాగం చేసిన నిజమైన వీరులను స్మరించుకునే రోజు ఇదని, వారి త్యాగం ఎప్పటికీ మరచిపోలేనిదన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి కుటుంబాలతో అండగా నిలుస్తుంది అని అన్నారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..పోలీసు అమరవీరులు దేశానికి చేసిన సేవ అనితర సాధ్యం అని అన్నారు. వారి త్యాగం వల్లనే సమాజం శాంతియుతంగా కొనసాగుతోందన్నారు. ప్రతి రోజు వారి సేవలను స్మరించుకుంటూ మరింత నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారికి ఎస్పీ ధైర్యం చెప్పి సత్కరించారు. తదుపరి భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే, ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ఎస్పీ స్వయంగా రక్తదానం చేయడం ద్వారా ఇతరులను ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపిఒ సిబ్బంది, పోలీస్ సంఘం అధికార ప్రతినిధి యాదిరెడ్డి, అనేక మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం ద్వారా అమరుల త్యాగాన్ని స్మరించుకోవడంతో పాటు భవిష్యత్ తరాలకు దేశసేవ విలువను తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. కాగా ఈ వేడుక ప్రతి ఒక్కరినీ భావోద్వేగపరిచింది.

# రైతు సదస్సును జయప్రదం చేయండి

నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త



ఈనెల 26న ఆదివారం వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించే రైతు అవగాహన సదస్సుకు నర్సంపేట డివిజన్ నుంచి అధిక సంఖ్యలో రైతు సోదరులు పాల్గొనాలని ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు తక్కలపల్లి రవీందర్ రావు పిలుపునిచ్చారు. బుధవారం డా. అర్జునపెల్లి మోహన్ రావు హాస్పిటల్ ప్రాంగణంలో వెలమ సంక్షేమ సంఘం నర్సంపేట డివిజన్ కమిటీ గౌరవ అధ్యక్షులు మోహన్ రావు అధ్యక్షతన రైతు సదస్సు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వెలమ సంక్షేమ సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు మేడవరపు కమలాకర్ రావు, ప్రధాన కార్యదర్శి సందినేని వెంకటేశ్వరరావు, ముఖ్యఅతిథిగా ఈ సందర్భంగా తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించే రైతు అవగాహన సదస్సుకు నర్సంపేట డివిజన్ నుంచి అధిక సంఖ్యలో రైతు సోదరులు పాల్గొనాలన్నారు. తమ తమ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో రైతులను ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు ప్రయత్నిస్తామని తెలిపారు. నర్సంపేట డివిజన్ నుంచి సుమారు 200 మంది రైతులు పాల్గొనే అవకాశం ఉన్నట్లు రవీందర్ రావు పేర్కొన్నారు. రైతు సదస్సుకు హాజరయ్యే రైతు సోదరులకు ప్రత్యేక బస్సు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నర్సంపేట డివిజన్లోని రైతు సోదరులు ఈ రైతు సదస్సుకు హాజరై వ్యవసాయం పట్ల వ్యవసాయ పరికరాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని డివిజన్ కమిటీ అధ్యక్షులు మేడవరపు కమలాకర్ రావు కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్జునపల్లి మోహన్ రావు మాట్లాడుతూ డివిజన్లోని రైతులందరూ రైతు సదస్సుకు హాజరుకావాలని అదేవిధంగా అదే ప్రాంగణంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని డివిజన్లోని రైతులు దీనిని కూడా వినియోగించుకోవాలని సూచించారు. రైతు సదస్సును జయప్రదం చేయడం కోసం మండలాల వారీగా ఇన్చార్జిలను, ప్రతి గ్రామానికి ఇద్దరు చొప్పున ప్రతినిధులను ఎన్నుకోవడం జరుగుతుందని. వారు తమ గ్రామంలోని రైతులందరినీ ఈ సదస్సుకు హాజరయ్యేటట్లు చేయవలసిందిగా కోరారు.

## మూడోసారి పాలు దానం చేసిన లిఖిత

చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త



ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ముచ్చటగా మూడోసారి తన పాలను తల్లి తన పాలను దానంగా ఇచ్చి ఆదర్శంగా నిలిచిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన పల్నాటి లిఖిత పేద చిన్నారులకు, అనాదలకు తన పాలను దానం చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిందని స్థానికులు తెలిపారు. లిఖిత మూడో సారి తన 12 లీటర్ల తల్లి పాలను హన్మకొండలోని ప్రభుత్వ మెటర్నిటి ఆసుపత్రి వైద్యులకు సిబ్బందికి అందించారు. కాగా లిఖిత మొదటి సారిగా నాలుగు లీటర్లు, రెండోసారి ఏడు లీటర్లు, మూడో సారి 12 లీటర్లు కలిపి మొత్తం 23 లీటర్ల పాలను దానంగా ఇచ్చిందన్నారు. కాగా ఎలాంటి సందేహాలు, అనుమానాలు లేకుండా అనాదలైన చిన్నారులకు ఎలాంటి స్వార్థం లేకుండా స్వచ్ఛందంగా ఇవ్వడం అభినందనీయమని పలువురు అన్నారు. కాగా స్వచ్ఛందంగా పాలను అందించిన లిఖితను అభినందించి ఇందుకు ప్రోత్సహిస్తున్న భర్త కర్ణాకర్ సైతం వారు ప్రశంసించారు.

## పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యం

జనగామ టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :



సమాజంలో పేదరిక నిర్మూలన కేవలం విద్యతోనే సాధ్యమని ఇన్ఫోసిస్ సంస్థ సేవా విభాగం మమత కోఆర్డినేటర్ రాపాక స్వాతి అన్నారు. మంగళవారం జనగామ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు తమ సంస్థ తరఫున మూడు కంప్యూటర్లు వితరణ చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సునంద అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వాతి మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద తమసంస్థ చేపట్టిన వితరణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విద్యా సంస్థలు ప్రత్యేకించి బాలికలు చదివే సంస్థలకు కంప్యూటర్స్ వితరణ చేస్తున్నట్లు తెలిపారు. తన జన్మభూమిపై గల మమకారంతో తమ నాన్నగారు పుర ప్రముఖులు ఫజ్జూరి జయహరి కోరిక మేరకు ఈ కళాశాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం కోఆర్డినేటర్ స్వాతి భర్త రాపాక నాగరాజు మాట్లాడుతూ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ నాయకురాలు సుధా నారాయణ మూర్తి ప్రోత్సాహంతో మన ప్రాంతంలో ఇప్పటివరకు పల్లగుట్ట, ములుగు, పాలకుర్తి, చిల్పూర్, రాయపర్తి పాఠశాలలకు కంప్యూటర్స్ వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి గా పాల్గొన్న లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు మాట్లాడుతూ స్వాతి దంపతుల సేవానిరతి, జన్మభూమిపై గల ప్రేమను అభినందించారు. ఈ ప్రాంతంలో మరిన్ని పాఠశాలలకు తమ సేవలు విస్తరించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు గట్టు వెంకన్న, పురప్రముఖులు అరుగుల శ్రీనివాస్, మహంకాళి హరిశ్చంద్ర గుప్త, బిజ్జల నవీన్, పి.నరసింహారావు, గట్టు శ్రీనివాస్, ఆర్. జగదీష్, మాశెట్టి సంతోష్, కళాశాల లెక్చరర్లు ఎస్.కృష్ణయ్య, వి.సంతోషి, సిహెచ్.ప్రభావతి, ఎన్.కృష్ణవేణి, జి.సింధూజ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి జ్ఞానజ్యోతి వెలుగులు ప్రతీ ఇంటా వెలగాలి

**-త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం**

రఘునాథపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త :

దీపావళి పండుగ ను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి జనగామ, చేర్యాల కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో మంగళవారం రఘునాథపల్లి మండలంలోని మండెలగూడెం గ్రామంలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందూజ్ఞాన వేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్నితో శిష్యుల తలలో జ్ఞానజ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడనుటకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని, అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మశక్తి ఉంది అనేందుకు గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే ఇంటిలోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్ని కి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉందని, ఈ విషయాన్ని ప్రతీఒక్కరూ తెలుసుకోవాలి. ఇదే దీపాలు వెలిగించే దీపావళి పండుగ లోని నిజమైన రహస్యం, అర్థం తెలుసుకుని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయంగా మారుతుందని తెలిపారు.కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి, జనగామ, చేర్యాల కమిటీల సభ్యులు దేవేందర్, పంచాక్షరి, లింగస్వామి, రామరాజు, సాయిరాజు, భాస్కర్ , శివరామకృష్ణ, యాదగిరి, శివ, సంతోష్, ఉపేందర్ , జయమ్మ, రమాదేవి, లత, రాజేశ్వరి, సుకన్య, లలిత, కవిత, రేణుక, సావిత్రి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## శిథిలావస్థలో ఉన్న దుగ్గొండి బస్టాండు

**-పట్టించుకోని అధికారులు**

**-ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**-మౌళిక వసతులు లేక ప్రయాణికుల అవస్థలు**

దుగ్గొండి, అక్టోబర్ 21, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రయాణికుల బస్టాండ్ శిథిలావస్థలో ఉంది. మండలంలోని 34 గ్రామాలు ఉన్నాయి. మండల కేంద్రానికి నిలయంగా దుగ్గొండి కేంద్రంలో నర్సంపేట ఆర్టీసి ఆధ్వర్యంలో బస్టాండ్ను నిర్మాణం చేపట్టారు. ముద్దునూరు, మైసంపల్లి, మల్లంపల్లి, గోపాలపురం, తొగర్రామయ్యపల్లి, దేశాయిపల్లి, రేబల్లె గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వచ్చి వరంగల్ నర్సంపేటకు బస్సు ప్రయాణం చేస్తారు. కానీ ఈ బస్టాండు 30 సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టారు. ప్రయాణికులు నిలబడటానికి ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిస్తే బస్షెల్టర్ వద్దకు వెళ్లి నిలబడితే రేకులన్ని పగిలి పోయాయి. బస్టాండులో మౌళిక వసతులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. 34 గ్రామాలకు ఈ బస్టాండును కేంద్రంగా ఏర్పాటు చేసి ఇంత వరకు ఆర్టీసి అధికారులు మరమ్మత్తులు చేయలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రం బస్టాండును మరమ్మత్తులు చేసి ఆదుకోవాలని ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## కేజీబీవోలో హెడ్ కుక్, హెల్పింగ్ కుక్ పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

నెక్కొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్లో వంటమనిషి(హెడ్కుక్), సహాయ వంటమనిషి (హెల్పింగ్కుక్) పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేకాధికారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పది ఉత్తీర్ణులై, అనుభవం కలిగిన అభ్యర్థులు నెక్కొండ మండలంలోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్లో ఈ నెల 25 సాయంత్రం 4గంటల వరకు విద్యార్హత పత్రాలు, ఆధార్, పాస్పోటోలతో దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు.

## అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ పోటీలకు జట్టు ఎంపిక



ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 21 ప్రభాతవార్త :

ఈనెల 24 నుంచి 31వరకు పంజాబ్లోని భటిండా గురు కాశీ యూనివర్సిటీలో నిర్వహించనున్న "అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ (పురుషులు/మహిళలు) పోటీల" కోసం విశ్వవిద్యాలయ జట్టును ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలో ఇండియన్ రౌండ్ (పురుషులు)..... నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన టి.సునీల్ కుమార్, రీకర్వ్ రౌండ్ (పురుషులు): హన్మకొండ కాకతీయ డిగ్రీ కాలేజీకి చెందిన బి. గంగరాజు, తొర్రూరు సమత డిగ్రీ కాలేజీకి చెందిన త్రిశూల్, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన ఈ.ఆనంద్, కే.అశ్విత్ దొర, రీకర్వ్ రౌండ్ (మహిళలు): వరంగల్ సి.కే.ఎం. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీకి చెందిన తన్వీర్ కౌసర్, కాంపౌండ్ రౌండ్ (మహిళలు): వరంగల్ పద్మావతి డిగ్రీ కాలేజీకి చెందిన మన్సురహ హసిభా, ఈ బృందానికి కోచ్ కమ్ మేనేజర్గా హన్మకొండ న్యూసైన్స్ డిగ్రీ కాలేజీ వ్యాయామ అధ్యాపకులు పి.రాజేష్ వ్యవహరిస్తారు.

# ములుగు జిల్లా కేంద్రంలో పోలీస్ అమరవీరులకు ఘనమైన నివాళి

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసి అమరులైన పోలీసులకు మంగళవారం ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ అమరవీరుల కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీస్ అధికారులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "ఈరోజు మనం పోలీస్ ఫ్లాగ్ డే ను గంభీరంగా పాటిస్తున్నాము. ఈరోజు మన దేశశాంతి భద్రత కోసం ప్రజల రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకునే రోజు. 1959 అక్టోబర్ 21 రోజు లడాకులోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా దళాల దాడిలో పదిమంది ధైర్యవంతులైన భారతీయ పోలీసులు సరిహద్దులను కాపాడుతూ వీరమరణం పొందారు ఆ ఘటన స్మారకార్థంగా ప్రతి సంవత్సరం ఈరోజు దేశవ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే ని నిర్వహిస్తాము. ఈరోజు మనం తలవంచు ఆ వీరుల త్యాగానికి నివాళులు అర్పిస్తున్నాము వారి పేర్లు స్మారక స్థూపాలపై చెక్కబడి ఉంచవచ్చు కానీ వారి ఆత్మ, వారి ధైర్యం, వారి సేవ మనందరిలో సజీవంగా ఉన్నాయన్నారు. పోలీస్ సేవ అనేది ఉద్యోగం కాదు అది ఒక బాధ్యత, త్యాగం ప్రజాసేవ పట్ల అంకితభావం. ప్రతి పోలీస్ అధికారి విధులకు బయలుదేరినప్పుడు తగిన భద్రత కోసం కృషి చేయడానికి తమ ప్రాణాన్ని పణంగా పెట్టి ప్రజల భద్రత కోసం కృషి చేయడానికి సిద్ధంగా



ఉంటాడు. ఇదే మన వృత్తి యొక్క మహత్యం. ములుగు జిల్లా సవాళ్లతో కూడిన అడవి ప్రాంతాలు మావోయిస్టు ప్రభావిత మండలాలు, దూర గ్రామాలు ఉన్నప్పటికీ మావోయిస్టు ప్రజలతో మండలాలు, దూర గ్రామాలు ఉన్నప్పటికీ మన సిబ్బంది ధైర్యంగా నిబద్ధతతో విధులను నిర్వహిస్తున్నారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ నేరాల నిరోధం వరదలు, అత్యవసర పరిస్థితులలో ప్రజలకు సహాయం చేయడంలో ములుగు పోలీసులు నిరంతరం ముందంజలో ఉన్నారన్నారు. ఈరోజు మనం పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద నిలబడి త్యాగాన్ని స్మరించి వారి పరంపరను కాపాడటానికి మనం అందరం ప్రతిజ్ఞ చేద్దామన్నారు. మన అమరులు విలువల కోసం తమ ప్రాణాలను అర్పించారని, మన అమరుల కుటుంబాలకు మనస్ఫూర్తిగా మన గౌరవం, సానుభూతి, మీ త్యాగం వెలకట్టలేనిదన్నారు. పోలీస్ విభాగం ఎల్లప్పుడూ మీతో తోడుగా ఉంటుందనీ వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. మన బలం ఐక్యతలో ఉన్నది మన శక్తి నిజాయితీలో ఉన్నదని మన ధ్యేయం ప్రజాసేవలో ఉన్నదని గుర్తు చేస్తున్నదనీ మన అమరుల త్యాగం మనకు స్ఫూర్తిగా నిలుస్తూ ప్రజల భద్రత కోసం అదే ధైర్యం అదే అంకితభావంతో సేవ చేయడానికి మన ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలని జైహింద్" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఆ తరువాత ములుగు డిఎస్పి రవీందర్ 2024 సంవత్సరం నుండి 2025 వరకు దేశవ్యాప్తంగా ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల వివరాలను తెలియజేస్తూ వారికి స్మరిస్తూ నివాళి అర్పించారు. తదనంతరం జిల్లా ఎస్పి పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛంతో నివాళులు అర్పించారు. అదే విధంగా అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా పోలీస్ యంత్రాంగం, అందరూ పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు. తదనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరపున బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులు, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డిఎస్పి రవీందర్, సిఐలు శ్రీనివాస్, దయాకర్ ,సురేష్, రమేష్, ఆర్ఐ స్వామి, సంతోష్ తిరుపతి, వెంకటనారాయణ, ఎస్సైలు ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ములుగు వార్త

## అంబరాన్నంటిన దీపావళి సంబరాలు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ;**



నరకాసురుని సత్యభామ వధించిన రోజును దీపావళిగా జరుపుకోవడం ప్రజల ఆనవాయితీగా వస్తుంది అందుకనే నరక చతుర్థి రోజున దీపావళి పండుగ మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా సోమ మంగళవారాలు అత్యంత వైభవంగా పండుగను జరుపుకున్నారు విజయసంకేతమే లక్షీ ్మ వ్రతం కావున బాణ సంచాలు పేల్చి సంబరపడ్డారు అమావాస్య అంటే కటిక చీకటి గనుక ఈ చీకటి పోవాలంటే దీపాలు వెలిగించాలి కాబట్టి ఇళ్ల ముందర దేదీప్యమానంగా వరుస దీపాలను వెలిగించి టపాసులు పేర్చి కేరింతలు కొట్టారు అలాగే బంధువులను పిలుచుకొని కుటుంబ సమేతంగా కేదారేశ్వర వ్రతాలను నోముకున్నారు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ రెండు రోజులు ఆనందంగా గడిపారు వరుసగా మూడు రోజులు ప్రభుత్వ సెలవు దినములు కావడంతో పల్లెల్లో సందడిగా మారింది పండుగ రెండు రోజులు పాలంపేటలోని సుప్రసిద్ధ రామప్ప దేవాలయానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు

## గోదావరిలో గల్లంతైన మృతదేహం లభ్యం

**వెంకటాపురం, ప్రభాతవావ్తెంకటాపురం**



మండలం ఆలుబాక గ్రామానికి చెందిన షేక్ బాషా (35) గోదావరిలో మునిగిపోయి మృతి చెందిన ఘటన విషాదం నెలకొల్పింది. రెండు రోజులుగా కొనసాగిన గాలింపు చర్యల అనంతరం మంగళవారం ఉదయం అతని మృతదేహం గోదావరి మడుగులో తేలి ఒడ్డుకు కొట్టుకు వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. బాషా ఆదివారం నాడు గోదావరి మధ్యలోని లంకకు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తుండగా, లంక కిందభాగంలో ఉన్న లోతైన మడుగులో ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానికులు పడవల సాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు. సిఐ ముత్యం రమేష్, ఎస్ఐ కొప్పుల తిరుపతి రావు నేతృత్వంలో రెండు రోజుల పాటు గోదావరిలో విస్తృతంగా చర్యలు చేపట్టారు. చివరికి మృతదేహం లభ్యమవడంతో పోలీసులు దానిని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం పంపించారు. మృతుడు పేద కుటుంబానికి చెందినవాడైన షేక్ బాషాకు భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే ఏకైక ఆధారం అయిన బాషా మృతి పట్ల గ్రామం అంతా శోకసంద్రంలో మునిగిపోయింది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## మహాదేవపూర్ అడవుల్లోకి...

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏజెన్సీ సహకారంతో మంగళవారం రామగుండంలో 243 కోతులను బంధించి మహాదేవపూర్ అటవీ ప్రాంతంలో వదిలివేసినట్లు అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమీషనర్ జె.అరుణశ్రీ తెలిపారు.




## ముఖ్యమంత్రిపై అద్భుతమైన పుస్తకం రచించిన దివ్యాంగుడు

**అక్టోబర్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

30 సంవత్సరాలు వయస్సు గల డిగ్రీ బీకాం, మరియు రాజనీతి శాస్త్రంలో పీజీ చేసిన దివ్యాంగుడు భూక్య మోహన్ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి పై అద్భుతమైన పుస్తకం రచించినట్లు మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు. తాను గిరిజన సంప్రదాయానికి చెందిన వాడినని అన్నారు. తన కుటుంబంలో ఎనిమిది మంది వ్యక్తులు చనిపోయిన కూడా ధైర్యాన్ని కోల్పోకుండా కుటుంబం నేపథ్యం లేకుండా, ఆర్థిక బలం లేకున్నా చాలా కష్టపడి బాల్యాన్ని మరియు ఉన్నత చదువులు చదివి పీజీ పూర్తి చేశాడు. ఏ రంగంలోనైనా పోరాటం చేయువారు తనకు ఇష్టమేనని ప్రస్తావిస్తూ సాహిత్య రంగంలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వారి యొక్క రాజకీయ ప్రస్థానంపై " రాజకీయంగా మొనగాడు " అనే పేరుతో తొమ్మిది పేజీల పుస్తకాన్ని రచించి 5 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులను సంచలనంగా సంపాదించానని అన్నాడు. అవి 1) నోబుల్ వరల్డ్ రికార్డ్స్, 2) వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్, 3 ) వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, 4) హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, 5) ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లు అని పేర్కొన్నారు. త్వరలో సీఎం చేతుల మీదుగా ఈ అద్భుతం సంచలనమైన పుస్తకం ఆవిష్కరణ ఉంటుందని వరంగల్ జిల్లాకు చెందిన రచయిత భూక్య మోహన్ మంగళవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలు విద్యార్థి నాయకులు గుగులోతు నవీన్ నాయక్, ధరావత్ నరసింహ నాయక్, మడకం రమేష్, కోరష గంగరాజు, కళ్యాణ్ నాయక్, బానోతు ఆది నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## జూదగాళ్లపై పోలీస్ పంజా

**తిప్పాపురం అడవుల్లో ..కోడిపందాల స్థావరాలపై ఆకస్మిక దాడులు**

**26 ద్విచక్ర వాహనాలు, పుంజులు, నగదు స్వాధీనం**

**వెంకటాపురం, ప్రభాతవార్త**



వెంకటాపురం మండలం తిప్పాపురం అటవీ ప్రాంతంలో విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం సాయంత్రం కోడిపందాల స్థావరాలపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. పోలీసులు రాకను పసిగట్టిన పందెం రాయుళ్లు ద్విచక్ర వాహనాలను వదిలివేసి అడవుల్లోకి పరారయ్యారు. ఈ దాడుల్లో 26 ద్విచక్ర వాహనాలు, మూడు కోడిపుంజులు, ఎనిమిది కోడి కత్తులు, రూ.4 వేలనగదును స్వాధీనం చేసుకొని, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలు, వస్తువులను వెంకటాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతిరావు మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి

**రాయికల్ ప్రభాతవార్త:**



రాయికల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ బూర్గుల రాజేందర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీమంత్రి జీవన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నాయకులు బాపురపు నరసయ్య, మహిపాల్, పాశం భూమయ్య, షాకీర్, దాసరి గంగాధర్, రాజ రెడ్డి, ఆనందం, రాజేష్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**అక్టోబర్ 21 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న జరుపుకుంటారు. భారత్‌చైనా సరిహద్దుల్లోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటిబుగ్గ (హాట్ స్ప్రింగ్స్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉంది. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం గా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది. పోలీసు అధికారులునేరస్థులను పట్టుకు నిశాంతిభద్రతలను కాపాడుతారు, ముఖ్యంగా పండుగ సందర్భాలలో మరియు అత్యవసర పరిస్థితుల్లో . వారు యూనిట్లు లేదా తుక్డీలలో పనిచేస్తారు. నేరం జరిగిన ప్రదేశానికి చేరుకున్న మొదటి అధికారులు వీరే.గత చరిత్ర ను , మన పూర్వీకుల అనుభవాలను, నెమరువేసుకుంటూ ఆనందం గా జీవితం గడపడానికే ఉత్సవాలు చేస్తూ ఉంటాము . సమాజానికి ఒక నిర్ధేశిత సందేశము ఇవ్వడానికి దినోత్సవాలు, చేస్తూఉంటాం .సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం పండుగలు చేస్తాము . ఏది చేసినా ఎక్కడ చేసినా ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసమే నిర్ధేశించబడుతుంది .పుట్టిన రోజు, పెళ్లి రోజు, అమ్మల రోజు, నాన్నల రోజు మరియు ప్రేమికుల రోజు. ఈ రోజుల్లో మనం ప్రత్యేకంగా వారి గురించి అలోచించి, వాళ్ళను కొనియాడి, మన బాధ్యతను గుర్తు చేసుకొంటాము.మరి ఈరోజు (అక్టోబర్ 21) పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం,గురించి అలోచించి మన బాధ్యతలేమిటో తెలుసుకుందాము,విధి, నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీసు శాఖ పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపు



కోవడం ఆనవాయితీగా వస్తుంది. విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన వారికి యావత్ పోలీసు శాఖ ఘనంగా నివాళులు అర్పించి, వారి ఆశయ సాధన కోసం పని చేస్తామని ప్రతిన భూనడానికి పోలీసుల అమరవీరుల దినోత్సవం వేదికగా నిలుస్తోంది.రక్షకభటులు తమ ప్రాణాలకు తెగించి సమాజ రక్షణకు పాటుపడుతూ ఉంటారు. ఖాకీ యూనిఫాంలో ప్రజలకు సహజమిత్రులుగా కనిపించే పోలీసులను చూస్తే కొండత ధైర్యం ఆపదలో వున్నవారికి కలుగుతుంది. పోలీసులు కూడా కట్టుకున్న వారిని, కన్న పిల్లలను విడిచి విధి నిర్వహణ పరమావధిగా భావిస్తూ ప్రాణాలను తణప్రాయంగా త్యాగించి సంఘటనలు కోకొల్లలుగా వుంటాయి. అమరజవానుల బలిదానంను స్మరించుకోవలసిన క్షణాలు ఇవి. చైనా యుద్ధం నుంచి నేటి అతర్గత భద్రత కోసం సాయుధసంఘర్షణలో ప్రతి నిత్యం చావుబ్రతుకుల మధ్య పోరాటం సాగిస్తూనే వున్నారు. ధర్మ సంరక్షణార్థం సమాజ వనానికి కంచెలుగా నిలిచి నిలువెత్తు ప్రాణాలను తృణపాయంగా అర్పించిన వారి సేవలకు నివాళులర్పించాల్సిన రోజే అమరవీరుల సంస్మరణ దినోత్సవం. వేసుకున్న ఖాకి దుస్తుల చాటున కారుణ్యం, కన్నీరు దాగి ఉన్న వత్తి ధర్మానికి తలొగ్గి ధైర్యసహసాలు ప్రదర్శించి వారి ప్రాణాలను తణ ప్రాయంగా పెట్టి ప్రజా రక్షణలో అమరులైన పోలీసులకు జోహార్లు. అసాంఘిక శక్తులను అనిచివేయడానికి పోలీసులు నిరంతరం కషి చేస్తూ విధి నిర్వహణలోసమిదలవుతున్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవ ఆవిర్భావం ఇలా భారత చైనా సరిహద్దులోని లడక్ ప్రాంతంలో గల హాట్ స్ప్రింగ్స్ అనే ప్రదేశంలో 1959 అక్టోబర్ 21న చైనా సైనికులు దాడి చేసిన సంఘటనలో 10 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు నేలకొరిగారు. అప్పటి నుంచి వారిని స్మరించుకుంటూ ప్రతి యేటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల స్మారక దినంగా జరుపుకుంటూ దేశ వ్యాప్తంగా శ్రద్ధాంజలి,ఘటిస్తున్నారు.త్యాగాలకు ఫలితం శూన్యం,అనునిత్యం అప్రమత్తంగా ఉండి శాంతి భద్రతలను కంటికి రెప్పలా కాపాడి విధి నిర్వహణలో అమరులైన పోలీసు,సంస్మరణ దినం రోజు మాత్రమే గుర్తుకు వస్తున్నామని మళ్లీ ఏడాది వరకు తమ కుటుంబాలను పట్టించుకునే వారు ఉండరని బోరున విలపిస్తున్నారు. కొందరికి ఆర్థిక సహాయం అందకపోగా మరికొందరికి ఉద్యోగం ఇవ్వలేదని, మరికొందరి పిల్లలకు ఉన్నత చదువులకు సహాయం అందించడం లేదని ఆవేదన చెందుతున్నారు. నక్సలైట్ల దాడిలో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చేయాలి. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను అర్పించిన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. తీవ్రవాద,ఉగ్రవాద దాడులతో పాటు అసాంఘిక శక్తుల దాడిలో విధి నిర్వహణలో వీరమరణం పొందిన వారిని సదా స్మరించుకుందాము.

## ఏటూర్‌నాగారం వార్త

### ఎస్పీ ముందు నలుగురు మావోయి లొంగుబాటు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**



ములుగు జిల్లా పోలీసులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం చేపట్టిన"పోరు కన్నా ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి" అనే అవగాహన కార్యక్రమం ఫలితంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,పోలీసు శాఖ అందిస్తున్న పునరావాస సదుపాయాల గురించి తెలుసుకొని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన గడపాలనే ఉద్దేశ్యంతో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు అజ్ఞాత సాయుధ దళ సభ్యులు మంగళవారం ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి.,ఐపిఎస్ సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిసినట్టు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు పార్టీ సభ్యులు కాగా, ఒకరు మిలీషియా కమాండర్ గాపనిచేశారు.జనజీవన స్రవంతిలోకలిసిన ఈ నలుగురు మావోయిస్టులకు సరెండర్ పాలసీలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి రూ.25,000/ చొప్పున జిల్లా ఎస్పీ అందజేశారు. లొంగిపోయి నగదు అందుకున్న వారు మడివి.కోసి (20), మడివి.ఇడుమ(21), ముచ్చకి.దేవ(21), మడకం.బండి(32) ఉన్నారు.ములుగు జిల్లాలో జనవరి నెల ప్రారంభం నుండి ఇప్పటివరకు మొత్తం వివిధ హోదాలలో ఉన్న 84 మంది నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులు స్వచ్ఛందంగా ములుగు పోలీసుల సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిశారు.

### వెంకటాపురంలో పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో రక్తదానం

**వెంకటాపురం,ప్రభాతవార్త**

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలోని అతిథి గృహం ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీస్ శాఖ, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్, చేయూత సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం నిర్వహించగా సీఆర్పీఎఫ్ 39వ బెటాలియన్ డీఎస్పీ వెంకటకృష్ణ ప్రారంభించారు. రక్తదానంలో యువత ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. రక్తదానం మానవతా సేవలో ఒక గొప్ప కర్తవ్యం అని, గ్రామీణ ప్రాంతాల్లో రక్తదానం ప్రాధాన్యంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.రక్తదానం ద్వారా పోలీస్ అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళి అర్పించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ నరేష్, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ కొప్పుల మురళి, సీఆర్పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, చేయూత సేవా సంస్థ సభ్యులు చిడెం రవికుమార్, చిడెం అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



# ద్వేదిప్యమానంగా వెలుగొందిన దీపావళి

**సంగెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

సృష్టిలో ఐదు విభాగాలుగా విభజించబడినటువంటి యుగాలు మొదటి యుగం కృతాయుగం, రెండవది త్రేతాయుగం, మూడవది ద్వాపర యుగం, ప్రస్తుతం నడుస్తున్న నాల్గవ యుగం కలియుగం అంతిమ గడియల్లో కొనసాగుతుంది. రాభోయేది సత్యయుగం. కృతాయుగం నుండి మొదలుకొని కలియుగం వరకు ద్వేదిప్యమానంగా వెలుగొందుతున్న దీపావళి పండుగ సృష్టికి లయకారులైనటువంటి త్రిమూర్తులు బ్రహ్మ, విష్ణువు, ఈశ్వరులు వీరి ముగ్గురులో అత్యంత కీలకమైన మహోన్నతుడైన దశవతార దైవ స్వరూపుడైన విష్ణుమూర్తి ద్వారానే దీపావళి ఉద్భవించబడిందని పురాణగాథల్లో సుస్పష్టంగా





లిఖించబడింది. కృతాయుగం నుండి మొదలుకొని ద్వాపర యుగం వరకు విష్ణుమూర్తి దుస్సహాసాలను భూస్థాపితం చేయడం కోసం త్రేతాయుగంలో రామ అవతారం, ద్వాపర యుగంలో కృష్ణావతరం దుష్టసంహారంపై యుద్దాలు చేసి విజయములు సాధించిన సందర్భంగా విజయానికి సాంకేతికంగా ఈ భూ ఖగోళంపై నాటి దేవతలు చెడు అనే చీకటి దుస్సాహసం, అంతమొందించినందుకే చీకట్లోనే ఆకాశాన్ని అంటే దీపాలు ద్వేదిప్యమానంగా వెలిగించి అంగరంగ వైభవంగా దీపాల పండుగను జరుపుకున్నారనేది పురాణ గాథల ద్వారా తెలుస్తోంది. ఈ నేపథ్యంతోనే నేటికి కలిసమాజం, దీపావళి పండుగను ద్వేదిప్యమానంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. దీపావళి పండుగ ఆశ్వయుజ బహుళ అమావాస్య రోజున ప్రారంభమై కార్తీకమాసం వరకు దీపాలను తమ ఇంటి గుమ్మాల వద్ద వెలిగిస్తారు. దీపావళి రోజు మహిళలు వ్యాపారస్తులు, పూజలు నిర్వహిస్తూ దీంతో పాటు నేటి నుండి కార్తీకమాసం వరకు కేదారీశ్వర నోములు జరుపుకుంటారు. ఇందులో భాగంగానే పరకాల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో దీపావళి పండుగను వయసుతో నిమిత్తం లేకుండా మూడు సంవత్సరాల నుండి మొదలుకొని మూడు పదులు దాటిన వయసు వారు కూడా అత్యంత వైభవంగా జరుపుకున్నారు. సంగెం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఆడపడుచులు మహిళలు తమ ఇంటి ఆవరణంలో ఇంటి గుమ్మంలో రంగు రంగుల పూలతో కంటికి కనుసొంపు కలిగే పూల ముగ్గులు వేసి అలరింప చేశారు. వివిధ రంగుల పూలతో తమ ఇండ్లకు అలంకరించి ద్వేదిప్యమానంగా దీపకాంతులు వెలిగించి టపాసులు పేలుస్తూ ఆకాశంలో చీకటిని చేదించే చిచ్చుబుడ్లను కాలుస్తూ కాంతులను వెదజిల్లారు. పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కుటుంబంతో సహా పరకాల నియోజకవర్గంలోని అన్ని మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు ఘనంగా దీపావళిని ద్వేదిప్యమానంగా జరుపుకున్నారు.

# కార్తీకం.. శుభప్రదంశైవ క్షేత్రాలకు పండుగ

## శోనెలంతా భక్తుల సందడినేటి నుంచి ప్రారంభం

*( పరకాల ప్రభాత వార్త )*

శివకేశవులకు ప్రీతికరమైనది కార్తికమాసం. ఏటా దీపావళి మరుసటి రోజు నుంచి ప్రారంభమయ్యే ఈ మాసంలో నెల రోజులపాటు ప్రజ లు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. ఈ మా సం ఈశ్వరారాధనకు చాలా ముఖ్యమైనది. శివాలయాలు రుద్రాభిషేకాలు, శివనామ స్మరణతో మార్మోగుతాయి. స్నాన, దాన, జపాలు, పూజ లు, ఉపవాసవ్రతాలు, దీపాలు వెలిగించడం, వనభోజనాలు వంటి వాటిని ఈ నెలలో చేయ డం ద్వారా జన్మజన్మల పాపాలు తొలుగుతాయని పురోహితులు పేర్కొంటున్నారు. ఈ మా సంలో వచ్చే పౌర్ణమి నాడు చంద్రుడు కృతిక నక్షత్ర సమీపంలో సంచరించడంవల్ల కార్తిక మా సం అని పేరు వచ్చింది. అదేవిధంగా ఈ మా సంలో విష్ణువును దామోదర నామంతో పిలుస్తారు. ఈ మాసంలో పాడ్యమి, చవితి, పౌర్ణమి, చతుర్దశి, ఏకాదశి, ద్వాదశి తిథుల్లో శివపార్వతు ల అనుగ్రహం కోసం మహిళలు పూజలు చేస్తుంటారు. వీటిలో సోమవారాలు, చవితి, ఏకాదశి, ద్వాదశి, పౌర్ణమి అత్యంత పుణ్యప్రదమైనవి. భక్తులు పుణ్య నదుల్లో స్నానాలు ఆచరించి ఉపవాస దీక్షలు చేస్తూ తులసి చెంత హరిపూజ, మహారుద్రాభిషేకం, లక్ష కుంకుమార్చన, లలితావిష్ణుసహస్రనామ పారాయణలు చేస్తే విశేష పు ణ్యఫలం లభిస్తుంది. అంతేకాకుండా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం సమయాల్లో దీపారాధన చేసే వారికి మంచి జరుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. హిందువులు ఈ మాసాన్ని అత్యంత పవిత్ర మాసంగా భావిస్తారు. రాత్రు ల్లో ఆలయాల్లోని తులసి చెట్ల వద్ద దీపాలను వెలిగిస్తారు. ఈ మాసంలో ఆలయాలు విశేష పూజలతో కార్తిక శోభను సంతరించుకుంటాయి. అయ్యప్ప దీక్ష తీసుకోవడం కూడా ఈ మాసంలోనే ఆరంభమవుతుంది.




# ఓరుగల్లు గాన కళావైభవం ప్రజా చైతన్య యాత్ర

*అక్టోబర్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:మన తెలుగు నేల సాంస్కృతిక గాథల్లో మరో విశిష్ట అధ్యాయం రాయబడుతుంది. అది ఓరుగల్లు గాన కళావైభం అనే ప్రజా చైతన్య యాత్ర. ఇది కేవలం ఒక సంగీత కార్యక్రమం కాదు, మనిషి విలువలను సమాజ మానవతను సృజనాత్మకతను స్ఫూర్తింపజేసే ఒక ఉద్యమం. సంగీతం ద్వారా ప్రజల హృదయాలను కలిపే ప్రయత్నం ఇది. అక్టోబర్ 26 2025 న హన్మకొండలోని కాళోజి కళాక్షేత్రం వేదికగా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఈ మహోత్సవం జరగనుంది. ఇందులో ప్రజా వాగ్గేయులు మైస ఎర్రన్న సామాజిక చైతన్యాన్ని నింపే 100కు పైగా గీతాలను ఒకే వేదికపై ఆలపించబోతున్నారు. ఇది ఒక ప్రపంచ రికార్డు స్థాయిలో నిలిపే విశేషమైన ప్రయత్నం. సాహిత్య వేత్తలు, కళాకారులు, విద్యావేత్తలు పరిశ్రమవేత్తలు, దాతలు, సాంస్కృతిక సంఘాలు, అభిమానంతో కూడిన సమాచారాన్ని అందిస్తున్నారు. దయా స్రవంతి అందరి మనసులో చిరకాలం మిగిలిపోవాలని మా ఆకాంక్ష. మంగళవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో కార్యక్రమానికి సమన్వయకర్తలుగా బిట్టవరం శ్రీమన్నారాయణ, విశ్వకవి సిరాజుద్దీన్, ప్రొఫెసర్ వి. తిరుపతయ్య, కోటిపల్లి శ్రీనివాస్ (సాహిత్యవేత్త), ఆలేటి శ్యామ్ సుందర్ (సమాజ శ్రేయోభిలాషి), రోజా క్రియేషన్స్ చైర్మన్ నల్ల లక్ష్మీ ్మనారాయణ, ఆంగ్ల కవి మైసయ్య, ఎర్రన్న , కందికట్ల విజయకుమార్, జూపాక శివ, ధారా దేవేంద్ర, మైస ఏలియా, మట్టెడ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూపల్లి కృష్ణారావు (సాంస్కృతిక మరియు పర్యటక శాఖ మంత్రి) గౌరవ అతిథులుగా డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ సభ్యురాలు, నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే, గోరేటి వెంకన్న ఎమ్మెల్సీ, గుండు సుధారాణి (మేయర్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్) ఇనుగాల వెంకటరామిరెడ్డి (చైర్మన్ కుడా), శ్రీమతి వెన్నెల (చైర్మన్ తెలంగాణ సాంస్కృతిక సారధి), రావుల కోమల కిషన్ 38వ డివిజన్ కార్పొరేటర్, ఏనుగుల నర్సింహారెడ్డి (డైరెక్టర్ సాంస్కృతిక విభాగం), గౌరవ అతిథులుగా శ్రీమతి స్నేహ శబరిష్ ఐఏఎస్ (జిల్లా కలెక్టర్ హనుమకొండ), సున్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ (పోలీస్ కమిషనర్ వరంగల్), జీవీ భాను ప్రసాద్ (అసిస్టెంట్ డైరెక్టర్), అతిథులుగా డాక్టర్ అంపశయ్య నవీన్, డాక్టర్ తామడ శరత్ చంద్ర, అభినవ ఘంటసాల, డాక్టర్ కే. అనిత రెడ్డి, ఇప్పనపల్లి రవికుమార్, పొట్లూరు హరికృష్ణ, మాజీ డైరెక్టర్ కల్చర్ ప్రొఫెసర్ బి. సురేష్ లాల్ డైరెక్టర్ ఎస్ డి ఎల్ సి ఈ, చైర్మన్ కేయూ ప్రొఫెసర్ వి. తిరుపతయ్య తదితరులు పాల్గొంటున్నట్లు ఓరుగల్లు గాన కళావైభవం ప్రజా చైతన్య యాత్ర నాయకులు తెలియజేశారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి



*.హాసన్ పర్తి, అక్టోబర్ 21, ప్రభాత వార్త.*

సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం అలుపెరగని కృషి చేస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివి , పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన అమరవీరుడు గ్రేహౌండ్స్ జూనియర్ కమాండర్ పెరుగు రవి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:మన సమాజంలో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి. వారు దేశం కోసం, ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించి అపారమైన ధైర్యసాహసానికి నిదర్శనంగా నిలిచి, అమరవీరులు చూపిన త్యాగమార్గం ప్రస్తుత పోలీసు సిబ్బందికి, యువతకు స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నాడు. ప్రభుత్వం ఎల్లప్పుడూ పోలీసు శాఖ సంక్షేమం కోసం కృషి చేస్తుందని గుర్తు చేశాడు. ప్రజలందరూ పోలీసుల పట్ల గౌరవభావం కలిగి, సమాజ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలి కోరాడు. హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌరు రాజి రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు, నక్క రవి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డి అన్వర్ కాంగ్రెస్ నాయకులు బండారి మొగిలి, చాందరాజు సంతోష్, మల్లాడి తిరుపతి రెడ్డి, వీరబోయిన రవి, బైరి సునీల్, లింగారెడ్డి, రవి, స్వర్ణలత, రావుల శ్రీకాంత్, ఎస్సై రవి, సిబ్బంది తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 26న తేదీన జరిగే మహాసభలను జయప్రదం చేయండి

## బొట్ల చక్రపాణి పిలుపు

*అక్టోబర్ 21, ప్రభాతవార్త, అయినవోలు*

:ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా మహాసభలు ఈనెల 26 న ఉదయం 10 గంటలకు వెయ్యి స్తంభాల గుడి నుండి ర్యాలీ ప్రారంభమై టీఎన్జీవోస్ భవన్ అలంకార్ జంక్షన్ లో జరిగే సభలలో జిల్లాలోని హమాలి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల.చక్రపాణి హమాలి కార్మికులకు పిలుపునిచ్చారు.మంగళవారం అయినవోలు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి ఒంటిమామిడిపల్లి హమాలి కార్మికులతో కలిసి జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.... హమాలి కార్మికులు ఎగుమతి దిగుమతి చేసే సందర్భంలో ప్రమాదాలు జరిగి కాళ్లు చేతులు విరిగిన వీరిని ఆదుకునే నాథుడే లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎగమతి దిగుమతుల ద్వారా ప్రభుత్వానికి కోట్ల రూపాయలు వస్తున్న వీరి సంక్షేమానికి నయా పైసా ఖర్చు చేయడం లేదని ఆయన తెలిపారు. అందుకే ప్రభుత్వం సంక్షేమబోర్డ్ ఏర్పాటు చేసి



సెస్ ద్వారా వచ్చే డబ్బులును వీరి సంక్షేమానికి ఖర్చు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఇతర రంగాలలో పనిచేస్తున్నా కార్మికులకు ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఈఎస్ఐ పిఎఫ్ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. హమాలి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించబోతున్న సభలలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దద్దు రాజు, గోనె మల్లయ్య, బరిగెల శ్రావణ్ ,కోలా సుధాకర్, నక్క మల్లేష్, రాజారపు. కుమార్, బరిగెల సందీప్,శ్రీకాంత్, జక్కుల రాజు బరిగెల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చిన హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు

*అక్టోబర్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*




:రాష్ట్ర రెండవ రాజధాని అయినా వరంగల్ మహానగరం ఎంజీఎం నుండి ములుగు రోడ్డు వరకు గల ప్రధాన రోడ్డు మార్గం లో స్థానిక సిటీ గ్రాండ్ హోటల్ ఎదురుగా పెద్దపెద్ద గుంతలు ఏర్పడినవి. ఈ గుంతల వల్ల గత కొన్ని రోజులుగా ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు కింద పడటం కూడా జరుగుతుంది. అనేకమంది వాహనదారులు ఆ గుంతల్లో పడి దెబ్బలు తగలడం కూడా జరిగింది. ఇట్టి గుంతల విషయమై నగర పాలక సంస్థ అధికారులు స్పందించకపోవడం వల్ల ఇంటర్నేషనల్ హుమాన్ రైట్స్ సొసైటీ ప్రతినిధులు మరియు కాకతీయ యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్ తదితరులు స్వచ్ఛందంగా స్పందించి సిమెంటు కంకర సేకరించి కాంక్రీట్ గా చేసి గుంతలను పూడ్చివేయడం జరిగింది. ఇంకా అనేక ప్రాంతాల్లో గుంతలు ఉన్నాయని ఇప్పటికైనా కుడా అధికారులు, మున్సిపల్ అధికారులు స్పందించి హన్మకొండ నగరంలో ఉన్న గుంతలను పూడ్చాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సొసైటీ ప్రతినిధులు, కాకతీయ యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్ లు ఒక ప్రకటనలో కోరారు.

# బీసీ రిజర్వేషన్ మహాధర్నాను విజయవంతం చేయండి

*ధర్మసాగర్ అక్టోబర్ 21 (ప్రభాతవార్త):*

42 శాతం బీసీ రిజర్వేషన్ సాధనకై ఏర్పాటుచేసిన మహాధర్నాను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గంగారపు ఎల్ల స్వామి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం ధర్మసాగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కేటాయింపు అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మసమాజ్ పార్టీ ధర్మసాగర్ మండల అధ్యక్షుడు అధ్యక్షుడు ఎల్ల స్వామి విచ్చేసి మాట్లాడుతూ గత 78 సంవత్సరాలుగా దేశ జనాభాలో మెజార్టీ అయిన బీసీలు రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ పరంగా వెనుకబడి ఉన్నారని 60 శాతం ఉన్న జనాభాలో కేవలం 29 శాతం మాత్రమే రిజర్వేషన్ అమలవుతోందని చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ సాధనకై ఈనెల 24న ఇందిరా పార్క్ లో జరుగు బీసీల మహాధర్నాను మేధావులు విద్యావంతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు కోల రమేష్ గౌడ్ ఎండి రజాక్ ఎండి అన్వర్ మాచర్ల కుమారస్వామి గౌడ్ నార్ల గిరి సదానందం మాదాసి కుమారస్వామి జిల్లా నాయకులు కొట్టే యోసేబు తదితరులు పాల్గొన్నారు



# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ క్రైం అక్టోబర్ 21 ప్రభాతవార్త



శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సోమవారం వరంగల్ కమీషనరేట్ కార్యాలయం అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు,వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి,ఎన్ సి సి గ్రూప్ కమాండర్ కర్నల్ సచిన్ అన్నారావు, కర్నల్ రవి,డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ప్రభాకర్ రావు శ్రీనివాస్, బాలస్వామి, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ. వి శ్రీనివాస్ రావుతో పాటు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్. ఐలు పోలీస్ . అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు వుంచి నివాళులు అర్పించారు. ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు ఖిశోక్ శ్రస్త్ర చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహానుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నిజాయితీతో పనిచేయాల్సి వుంటుందని తెలిపారు. అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం:జరుగుతుందని అన్నారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో శాసన సభ్యులు, పోలీసులు, అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గొని పోలీసు అమరవీరులకు జోహార్లు అర్పించారు.

# పూలే విగ్రహాన్ని కూల్చిన దుండుగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వమే పూలే నిలువేత్తు కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలి

### అణగారిన వర్గాలకు విధ్యను అందించిన మహానేత పూలే

### డిబిఎఫ్ రాష్ట ఉపాధ్యక్షులు, చుంచు రాజేందర్ డి.ఎచ్ పియస్ జిల్లా అధ్యక్షులు సంఫి ఎలేందర్

వరంగల్ సిటీ అక్టోబర్ 21 ప్రభాతవార్త

వరంగల్ జిల్లా కరీమాబాద్, ఉర్సు కేంద్రంలో భారత దేశ సంఘ సంస్కరణ కర్త అణగారిన వర్గాలకు విధ్యను అంకూరార్పణ చేసిన పుణ్య మూర్తి మహాత్మా జ్యోతి రావ్ పూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం కఠినంగా శిక్షి ంచాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, చుంచు రాజేందర్, డి.ఎచ్ పియస్ జిల్లా అధ్యక్షులు సంఫి ఎలేందర్ డిమాండ్ చేశారు. విగ్రహం ధ్వంశం జరిగిన స్థలాన్ని సభ్యులతో కలిసి పర్యటించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ధ్వంశం అయిన పూలే విగ్రహాన్ని ప్రభుత్వమే నెలకొల్పాలని అన్నారు. ఇంతకు ముందు ఒకసారి ఇదే పూలే విగ్రహాన్ని దుండగులు కూల్చడం జరిగిందని, ఇది రెండవ సారి కూల్చివేత చేయడం సబ్యసమాజం సిగ్గుతో తలదించుకునే హేయమైన చర్యన్నారు. దేశ మూల వాసుల అస్థిత్వావాలను దెబ్బతీస్తూ, మహానీయుల విగ్రహాలను కూల్చడమే ధ్వేయంగా మనువాధం పనిచేస్తుందని, విగ్రహలను కూల్చిన దుండుగులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందన్నారు.పూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోని, ప్రభుత్వమే పూలే నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతి రావ్,సామాజిక న్యాయవేధిక రాష్ట్ర నాయకులు కేడల ప్రసాద్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల రవి కుమార్, బిఎల్ఎఫ్ జిల్లా నాయకులు ఐతం నగేష్, బిఎస్పి నాయకులు నాగరాజు, బిసి సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఉద్యమనేత గబ్బెట సుధాకర్ కు కన్నీటి వీడ్కోలు

వరంగల్ సిటీ అక్టోబర్ 21 ప్రభాతవార్త



దండోరా ఉద్యమ నేత గబ్బెట సుధాకర్ అకాల మరణం దిగ్ బ్రాంతికి గురి చేసిందని దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం అయన భౌతికాయనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా లేబర్ కాలనీ ప్రతాప్ నగర్ లో దండోరా ఉద్యమ నేత గబ్బెట సుధాకర్ మరణించడం తీరని లోటని అన్నారు. దండోరా ఉద్యమ నాయ కత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించే పోరాటంలో ఆయన ముందు వరుసలో ఉన్నారని అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలో బలంగా నాతో ఉంటూ ఉద్యమంలో అనేకమైన ఆటుపోట్లు వచ్చిన తోడుగా ఉన్నారని గుర్తు చేశారు. గల్లి నుంచి ఢిల్లీ వరకు ఉద్యమ పిలుపులో అయనతో ఎన్నో ఘట్టాలు మార్వలేనివని విచారం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ఎస్సి వర్గీకరణ బంధు పిలుపులో భాగంగా వరంగల్ పోలీసు ట్రైనింగ్ క్యాంప్ ఉద్యమ నాయకత్వాన్ని నిర్బంధం చేసిన క్రమంలో గాయాల పాలై హాస్పిటల్ కు తీసుకెళ్లి వైద్యం అందే కాడ మీతో ఉండి మిమ్ముల‌ను ధైర్యం చెప్పిన సంఘటనలు ఇప్పటికీ గుర్తుకు వస్తున్నాయని కన్నీటి పర్యంతమయ్యారు. అందరితో ఆప్యాయత ఉండే మీరు మమ్ములను దూరం అవడం చాలా బాధాకమని మీ ఆశయం కోసం దళిత క్రైస్తవ హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ నివాళులు కార్యక్రమంలో బొర్రా బిక్షపతి మాదిగ, ఎంఆర్పిఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి, మాజీ ఏజీపీ అడ్వకేట్ జన్ను ఆనంద్ కుమార్, దళిత క్రైస్తవ ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సింగారపు సునీల్, ఉపాధ్యక్షులు మాదాసి బిక్షపతి, సీనియర్ నాయకులు సందెల లాజర్, లింగాల ఇమ్మానియేల్, జిల్లా నేతలు కొండ్ర రాజు, మంద బాబు, సిలువేరు చిన్నా, జన్ను మధుకర్, ఐత క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

# ద్విచక్ర వాహన దొంగలు అరెస్టు

### కోర్టులో హాజరు పరిచిన పోలీసులు

గీసుగొండ అక్టోబర్ 21 ప్రభాతవార్త.




తరచూ ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన గీసుకొండ మండలం గొర్రె కుంట ఎక్స్ రోడ్డు సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక సీఐ విశ్వేశ్వర్ కథనం ప్రకారం. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం పాత మల్లయ్య పాలెం గ్రామానికి చెందిన పులిగోరు శాంతి కుమార్ ప్రస్తుతం వరంగల్ చారుబౌలి ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. మరో వ్యక్తి మహబూబాద్ జిల్లా బెతోల్ గ్రామానికి చెందిన భూక్య వినయ్ కుమార్ ప్రస్తుతం లేబర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈ ఇద్దరు వ్యక్తులు గత వారం రోజుల క్రితం గీసుకొండ మండలం జాన్ పాక రైల్వే గేట్ సమీపంలో ఉండబడినటువంటి మోటార్ సైకిల్ ను దొంగిలించి పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సందర్భంలో. మంగళవారం గొర్రెకుంట ఎక్స్ రోడ్డు సమీపంలో స్థానిక ఎస్సై అనిల్ కుమార్ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా నెంబర్ లేకుండా ఉన్న మోటర్ సైకిల్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు వెంటనే స్థానిక పోలీసులు వారిని ఛేదించి పట్టుకొని విచారించగా గత వారం రోజుల క్రితం జాన్ పాక రైల్వే గేటు వద్ద ద్విచక్ర వాహనాన్ని అపారించినట్లు ఒప్పుకోవడంతో వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. ఇద్దరు దొంగలను చాకచక్యంగా పట్టుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచిన ఎస్ఐ అనిల్ కుమార్ తో పాటు సిబ్బందిని సిఐ విశ్వేశ్వర్ అభినందించారు.

# తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో అక్టోబర్ 21 ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఒక ప్రకటన విడుదల చేసారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ 2047" సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25వ తేదీతో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarisingఅనే వెబ్సైట్ ను సందర్శించి జిల్లా ప్రజలు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ కోరారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

**రఘునాథపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలకేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్లో పోలీస్ అమరవీరుల దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో అసువులు బాసి అమరులైన పోలీసులను గుర్తు చేసుకుంటూ జరిగిన పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్లో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ పోలీసులనుండి గౌరవ వందనం స్వీకరించి అమరులైన పోలీసులకు ఘన నివాళులర్పించారు. నిజాంబాద్ జిల్లాలో ఏఆర్ కానిస్టేబుల్ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన సందర్భంగా రెండు నిమిషాలు మౌనంపాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణలో పోలీస్ సేవలు కీలకమని, వారి సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఎండ, వాన, నగలు, రాత్రిలేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగకు వారినికూడా త్యజించి పోలీసులు ప్రజల కోసం పనిచేయడం అభినందనీయమని కొనియాడారు. విధినిర్వహణలో అంతర్గత భద్రతను కాపాడేపనిలో ప్రజలకోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ వారిని స్మరించుకోవడం మన కర్తవ్యమని, పోలీసులు లేని సమాజాన్ని ఉహించుకోలేమని, ప్రతీఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే అన్నారు. శాంతిభద్రతలను అదుపులో పెడుతూ నేరాలను నియంత్రిస్తూ ప్రతీరోజు ఒక చాలెంజ్ తో పోలీస్ యంత్రాంగం పని చేస్తుందన్నారు. ఎన్నికలు జరిగిన సమయంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అలాగే అకాల వర్షాల వల్ల ఏర్పాడిన ఇబ్బందులను తొలిగించడంలో జిల్లాలో క్రైమ్‌రేట్ తగ్గించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న ప్రతీఒక్క పోలీస్ అధికారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్రనాయక్, జనగామ, వర్ధన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్, ఏసీపీలు, ఐపీఎస్ పండరి చేతన్ కుమార్, అంబటి నరసయ్య, భీమ్ శర్మ, జనగామ రూరల్ సిఐ ఏడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పాలకుర్తి సీఐ జానకిరామ్‌రెడ్డి, వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు, నర్మెట సీఐ అబ్బయ్య జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐలు నరేష్, వినయ్ కుమార్, శ్రవణ్, భరత్, రామారావు, నవీన్, ఎస్కె హమీద్, చెన్నకేశవులు, రాజేష్ కుమార్, నగేష్ , సాయిబాబు, రాజు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు అనుగుణంగా కళ్యాణమండపం పనులు ఉండాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



పాలకుర్తి మండలప్రజల వినియోగాలకు అనుగుణంగా సోమేశ్వర కళ్యాణ మండపంపనులు ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని, సోమేశ్వర కళ్యాణమంటపాన్ని కలెక్టర్ రిజ్వాన్‌బాషా సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పలు రిజిస్టర్‌లను కలెక్టర్ పరిశీలించారు. రెవిన్యూపరంగా ఎలాంటి పెండింగ్ ఉండదని సూచించారు. అనంతరం మండల సమైక్యకు సంబంధించిన సోమేశ్వర కళ్యాణమంటపానికి వెళ్లి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను చూశారు. నవంబర్ మొదటి వారంలో కళ్యాణమండపం ప్రారంభం చేసుకునే విధంగా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి కావాలన్నారు. ఫంక్షన్ హాల్ ఏర్పాటుకి కావలిసినచైర్స్, డెకరేషన్ ఐటమ్స్, సివిల్ వర్క్స్, ఫాల్ సీలింగ్‌వర్క్స్, పెయింటింగ్, నేమ్ బోర్డు తదితర పనులు త్వరగా పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, డిఆర్డీఓ, డిపిఓ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నెలవుగా అక్కరాజుపల్లి క్రాసింగ్..!

**- రోడ్డుప్రమాదాల నివారణకు రెయిన్బోయూత్ ముందడుగు**

**- గ్రామబస్టాండ్ వద్ద బారికేడ్స్ ఏర్పాటు**

**తరిగొప్పుల, అక్టోబరు 21 ప్రభాతవార్త :**



అక్కరాజుపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలోని మూలమలుపు వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న సంగతి విధితమే. ఇటీవల పల్నాడు జిల్లా కారంపూడి గ్రామానికి చెందిన డాక్టర్ రవి కిషోర్ (31) దురదృష్టవశాత్తు ప్రమాదంలో మృతిచెందడంతో ఈ సమస్య మరలా పునరావృతమైంది. 2023లోనే రెయిన్బో యూత్ అసోసియేషన్ సభ్యులు సమస్యను దృష్టిలో పెట్టుకుని ప్రమాద సూచిక బోర్డులు క్రాసింగ్‌కు వందమీటర్ల దూరంలో ఏర్పాటు చేశారు. వీటితో పగటి సమయంలో ప్రమాదాలు కొంతమేర తగ్గినప్పటికీ, రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. యూత్ సభ్యులు ప్రమాదాల స్థాయి తగ్గించేందుకు మూలమలుపు వద్ద ఉన్న చెట్లకు ఎరుపు రంగు రేడియం స్టిక్కర్లు అంటించి డ్రైవర్‌లకు జాగ్రత్త సూచనలు అందేలా చేశారు. తాజాగా యూత్ సభ్యులు సిఐ అబ్బయ్యను కలుసుకుని, అక్కరాజుపల్లి బస్టాండ్ వద్ద ప్రమాద మూలమలుపుల వద్ద బారికేడ్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సిఐ అబ్బయ్య వెంటనే స్పందించి త్వరలో బారికేడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి చేస్తున్న మానవతా దృక్పతానికి యూత్ సభ్యులను సిఐ అభినందించారు. రెయిన్బో యూత్ సభ్యులు మాట్లాడుతూ మా విజ్ఞప్తికి సానుకూలంగ స్పందించి సమస్య పరిష్కారానికి ముందడుగువేసిన సిఐకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు భోగం అనూప్, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, మాజి అధ్యక్షులు అంకం రాజు, మంచినీళ్ల హరిప్రసాద్, అక్తర్, పలుచని హరిప్రసాద్ పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళులు

**నర్మెట, అక్టోబరు 21 ప్రభాతవార్త :**



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నర్మెట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపంవద్ద మంగళవారం పోలీసు సిబ్బంది మండల ప్రజలు అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి వారి త్యాగాలను వెలకట్టలేనివని సిఐ అబ్బయ్య అన్నారు. ఎస్సై నైనాల నగేష్, డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, పోలీసు సిబ్బంది ఏఎస్ఐ వెంకటొండ్డి, హెడ్ కానిస్టేబుల్ వేణు, సిబ్బంది రామతల్లి, భాస్కర్, రాజు, రాము, భాష, మల్లయ్య ప్రజ్ఞాపురం కరుణాకర్, ప్రజలు పాల్గొన్నారు.

## పీఎండీడీవైకె యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**




జిల్లా అభివృద్ధికోసం వివిధ శాఖల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవాలో క్షేత్రస్థాయిలో పరిశీలించి కార్యాచరణ త్వరగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పీఎండీడీవైకే కార్యక్రమ అమలుకు వివిధ శాఖల ద్వారా చేపట్టాల్సిన కార్యాచరణపై సమీక్షించారు. వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచి స్థిరమైన పద్ధతులను ప్రోత్సహిస్తూ గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచడానికి రూపొందించిన సమగ్ర వ్యవసాయ కార్యక్రమయిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకానికి దేశ వ్యాప్తంగా ఎంపిక అయిన వందజిల్లాల్లో జనగామ జిల్లా ఒకటి అని తెలిపారు. జిల్లా అభివృద్ధికోసం వివిధశాఖల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవాలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి కార్యాచరణను త్వరగా రూపొందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలే కాకుండా ఎన్‌జీఓల ద్వారా, పబ్లిక్, ప్రయివేట్, పార్ట్నర్షిప్ ద్వారా అమలయ్యే కార్యక్రమాలను కూడా సూచించవచ్చాన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి, సిపిఓ, డిసిఓ, జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి, ఏవో కలెక్టరేట్, ఎల్‌డీఎం తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కేదారేశ్వర వ్రతాలు

**బచ్చన్నపేట, అక్టోబరు 21 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలవ్యాప్తంగా దీపావళి పర్వదినం పురస్కరించుకొని అమావాస్య నాడు కేదారేశ్వర నోములు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. భక్తిశ్రద్ధలతో కేదారేశ్వర వ్రతం అనేది పార్వతీదేవి శివుని అర్ధశరీరాన్ని పొందడానికి ఆచరించిన వ్రతం. దీపావళి అమావాస్య రోజున చేశారు. ఈవ్రతాన్ని ఆచరించడంవల్ల అష్టైశ్వర్యాలు, అన్నవస్త్రాలకు లోటుండదని, భార్యాభర్తల మధ్య అనురాగాలు పెరుగుతాయని నమ్మకం. ఈ వ్రతంలో 21వ సంఖ్యకు చాలా ప్రాముఖ్యత ఉంది.





## అంబరాన్నంటిన దీపావళి సంబురాలు

**బచ్చన్నపేట, అక్టోబరు 21 ప్రభాతవార్త :**



దీపావళి సంబరాలు అంబరాన్ని అంటాయి.... దీపావళి వేళ లక్ష్మీదేవికి పూజచేసిన హిందూ సోదరులు సోమవారం సాయంత్రం నుంచి టపాసులు పేలుస్తూ సందడి చేశారు. వయసు భేదాలు లేకుండా చిన్నాపెద్దా అంతా కలిసి ఆనందంగా చేసుకునే వెలుగుల పండుగే దీపావళి. జీవితంలో అమావాస్య చీకట్లు తొలగి వెలుగులు నింపే సంతోషాల సంబరమిది. సంస్కృతి, సంప్రదాయాల మధ్య అలాంటి వేడుకను అందరూ సందడిగా చేసుకుంటున్నారు. ప్రమిదల్లో దీపారాధనలు చేస్తున్నారు. బాణసంచా దుకాణాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివెళ్లారు. దుకాణాల వద్ద ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కాగా, గతంతో పోల్చితే టపాసుల ధరలు ఎక్కువగా ఉన్నాయని.. మధ్యతరగతి కుటుంబాలు వేడుకను చేసుకునే పరిస్థితి లేదని చెప్పారు. గతంలో ఐదువేలు వెచ్చించి కొనుగోలు చేస్తే చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరికి సరిపడ టపాసులు వచ్చేవని వినియోగదారులు అంటున్నారు. కానీ, ఇప్పుడు పదివేలు వెచ్చించి కొనుగోలు చేసినా కనీసం అర్ధగంట కూడా కాల్చలేమని అనిపిస్తోందని అంటున్నారు. సామన్యులు టపాసులు కొనే స్థితి లేదని, మేము ఏం చేయలేము ధరలు పెరిగిపోయాయని అమ్మకందారులు అంటున్నారని ప్రజలు వాపోతున్నారు.

# అమావాస్య భోజనానికి అనూహ్య స్పందన

**-నర్సంపేటలో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న యువకులు**

నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

ముగ్గురి మిత్రుల ఆలోచన ఓ మంచి కార్యరూపం దాల్చింది. అదే అన్నపూర్ణఅమావాస్య భోజనం నర్సంపేట పట్టణానికి చెందిన కొంత మంది యువకులు తాము సంపాదించిన సంపాదనలో ఎంతో కొంత నిరుపేదలకు ఖర్చుపెట్టాలనే ఆలోచనతో ఒక






ఆలోచన కుదుర్చుకున్నారు. ఆ ముగ్గురు మిత్రులే పట్టణానికి చెందిన బాదం అనిల్, తుమ్మలపల్లి సురేందర్, మల్యాల ప్రవీణ్ వీరు అన్నదానం చేయాలనే ఆలోచనకు వచ్చి తమతో పాటు కొంత మంది తమ మిత్రులకు ఈ విషయం చెప్పి అన్నదానం చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఇందుకోసం ఆర్ధికపరమైన అవసరం ఉంటుంది కాబట్టి ఎలా చేయాలో ఆలోచన పడ్డారు. ఇంకేముంది. వారి ఆలోచనకు పదును పెట్టి నెలలో ఒకరోజు అన్నదానం చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఇందుకోసం ముగ్గురు మిత్రులతో పాటు మరో 30మందిని పోగు చేసి ఒక్కొక్కరు నెలకు రూ.500 విరాళం ఇవ్వాలని నిర్ణయించుకొని ఒక గ్రూప్‌గా ఏర్పడ్డారు. ఈ డబ్బులతో పట్టణంలో ప్రతి నెల అమావాస్య రోజు అన్నదానం చేయాలని కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శ్రీభద్రకాళి అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సమితి పేరుతో పట్టణంలోని వరంగల్ రోడ్డులో ప్రతి నెల అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి పట్టణానికి వచ్చే బాటసారులు, నిరుపేదలు భోజనం చేసి సంతృప్తిగా పోతున్నారు. ఇలా ప్రతి నెల అమావాస్య వచ్చిందంటే వరంగల్ రోడ్డులో ఉచిత రుచికరమైన భోజనం వస్తుందనే ఆలోచనతో నిరుపేదలు, బాటసారులు ఈ అన్నదాన కార్యక్రమంలో సంతృప్తిగా భోజనం చేస్తున్నారు. ముగ్గురు మిత్రులను ఆదర్శంగా తీసుకొని 30మంది తయారయ్యారు. ఈ వితరణ కమిటిలో ప్రస్తుతం 130మంది సభ్యులుగా చేరి ప్రతి నెల రూ.500 ఆర్ధిక సహాయం చేస్తుండటంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గత కొన్ని నెలల నుంచి ఈ కార్యక్రమాన్ని చేపట్టం వల్ల వీరి దాతృత్వానికి పలువురు ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం ప్రతి నెల అమావాస్య రోజు సుమారు 500మందికి పైగా భోజనాలు పెడుతున్నారు. ఇటీవల కాలంలో వ్యవసాయ మార్కెట్‌కు వచ్చిన రైతుల కష్టాలను చూసి అక్కడ కూడా ఉచిత భోజనాన్ని అందిస్తున్నారు. యువకులు చేసే ఈ మంచి కార్యక్రమానికి పట్టణానికి చెందిన వ్యాపారస్తులు, ఉద్యోగులు సైతం సహకరిస్తూ ప్రతి నెల వంటల తయారీలో పాల్గొని స్వయంగా భోజనాలను వడ్డిస్తున్నారు. రాభోయే రోజుల్లో కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని అన్నప్రసాద వితరణ కమిటి సభ్యులు తెలిపారు.



# నాన్‌టిచింగ్ సిబ్బంది నియామకం హర్షనీయం


నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ సిబ్బంది నియమకం పట్ల ఎబిఎస్ఎఫ్ నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ , స్వేరోస్ మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్, బిఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కడపక రాజేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల (బాలికల)లో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ సిబ్బంది నియమించాలని గత నెల



రోజుల క్రితం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ద్వారా ప్రభుత్వాన్ని కోరగా అట్టి సమస్యపై ప్రభుత్వం స్పందించి వరంగల్ జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాలలో నాన్ టీచింగ్ నియామకాలకు ఆదేశాలు జారీ చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, వరంగల్ జిల్లా కలెక్టర్, డాక్టర్ సత్య శారద, వరంగల్ విద్యాశాఖ అధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రశాంత్, వినయ్, పవన్, రవీందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త



### గ్రీన్ స్టార్ హాస్పిటల్‌లో ఆప్తమాలజీ యూనిట్ ప్రారంభం

నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త



పట్టణంలోని గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆప్తమాలజీ కంటి వైద్య యూనిట్ ను ప్రారంభించినట్లు గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. బుధవారం నుండి స్టార్ హాస్పిటల్ లో కంటి వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని కంటి ఆపరేషన్లు కంటిలో పోరా, లెన్స్ లాంటి ఆపరేషన్లు కూడా చేయబడుతాయని డయాబెటిక్ పేషెంట్లకు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ విద్య కంటి వైద్య నిపుణులు నామాల అనిల్, గ్రీన్ స్టార్ హాస్పిటల్ డైరెక్టర్లు బీరం నాగిరెడ్డి, నాయుడు శ్రీనివాస్, అనంతగిరి రవి ,గోనె యువరాజు, పీఆర్‌వో రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం దగ్ధం

నెక్కొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు ఓ ద్విచక్ర వాహనానికి నిప్పంటుకొని దగ్ధమైన సంఘటన మండలంలో మంగళవారం నెలకొంది. వివరాల్లోకి వెళితే నెక్కొండచంద్రుగొండ గ్రామానికి చెందిన బోనగిరి వీరస్వామి అనే వ్యక్తి నర్సంపేట రోడ్డులోని పెట్రోల్ బంకులో ఓ డబ్బాలో రెండు లీటర్ల పెట్రోలు పోసుకొని ద్విచక్ర వాహనంపై సిగరెట్ తాగుతూ వెళ్ళాడు అప్పుడు ఆ సిగరెట్ రోడ్ మీద వేసే క్రమంలో ద్విచక్ర వాహనం పై పడటంతో వెంటనే అకస్మాత్తుగా బైక్ నుంచి మంటలు వ్యాపించగా అతను బైక్ నుంచి దూకడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది.



### కుక్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**-మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ**

చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలం లోని కేజీబీవి పాఠశాలలో హెడ్ కుక్ ఒక్క పోస్టు, మోడల్ స్కూల్ అమీనాబాద్ లో అసిస్టెంట్ కుక్ రెండు పోస్టులకు అర్హులు అయిన వారు దరఖాస్తులు చేసుకోగలరని ఎంఈఓ బైరి సరళ తెలిపారు. కేజీబీవి పాఠశాల లో ఒక్క హెడ్ కుక్ పోస్టుకు పదవ తరగతి పాస్ అయి ఉండాలి.అలాగే మోడల్ స్కూల్ అమీనాబాద్ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టులకు (రెండు) ఏడవ తరగతి పాస్ అయి ఉండాలి. పై పోస్టులకు అప్లై చేసే వారు తప్పకుండా స్థానిక మండలం వారై ఉండాలని. అలాగే వారు 18 నుండి 45 సంవత్సరాలు లోపు ఉండాలి .మహిళలు మాత్రమే ఇందుకు అర్హులని, వంటలో అనుభవం కల్గి ఉండాలని, ఈ పోస్టులకు దరఖాస్తులు చివరి తేది 25 అక్టోబర్ 2025.ఇట్టి దరఖాస్తులకు స్టడీ సర్టిఫికెట్లు , ఆధార్ కార్డు,పాస్ ఫోటో తదితర సర్టిఫికెట్ లను అటాచ్ చేయగలరు. హెడ్ కుక్ పోస్టులకు దరఖాస్తులను కేజీబీవి పాఠశాల యందు అలాగే అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులును మోడల్ స్కూల్ అమీనాబాద్‌లో సమర్పించాలని ఎంఈవో తెలిపారు.

# పౌష్టికాహార సేకరణతోనే సంపూర్ణ ఆరోగ్యం సుసాధ్యం

నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సుసాధ్యం అవుతుందని వినియోగదారుల సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ ఠాకూర్ సింగ్ క్యాట్ కో అన్నారు. మంగళవారం పట్టణంలోని అటామనస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆహార వారోత్సవాలలో భాగంగా రాష్ట్ర, ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ మల్లం నవీన్ కుమార్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ డాక్టర్ ఠాకూర్ సింగ్ క్యాట్ కో మాట్లాడుతూ మన యొక్క ఆహారపు అలవాట్లే మన యొక్క జీవనశైలిని మన ఆరోగ్యాన్ని ప్రతిబింబిస్తాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయని అది ఆరోగ్యం పై తీవ్ర




ప్రభావాన్ని చూపుతుందని. విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలని మెరుగైన ఆహారం మెరుగైన భవిష్యత్తు కోసం చేయి చేయి కలుపుదాం అనే నినాదాన్ని చాటారు. హనుమకొండ జిల్లా వినియోగదారుల విజిలన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాసు మాట్లాడుతూ మనం తినే ఆహారంలో రసాయనాల వాడకం రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నాయని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఉత్పత్తిని అందించే ఉద్దేశంతో, అధిక లాభాల ఆశతో కల్తీ ఆహారాన్ని ప్రజలపై రుద్దుతున్నారని, విద్యార్థులు అవగాహన కలిగి ప్రజలను అవగాహన కల్పించాలని అందుకే తమ సంస్థ విద్యార్థులను సోల్జర్ గా ఎన్నుకుందని ప్రజలను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించి రసాయన వాడకాలం తగ్గించి ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి విద్యార్థులతో పేర్కొన్నారు. కార్యక్రమంలో రసాయన శాస్త్రం అధిపతి డాక్టర్ కందాల సత్యనారాయణ తో పాటు కళాశాల అధ్యాపకులు, వరంగల్ జిల్లా వినియోగ దారుల సంఘాల అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, ఏనేగు సుదర్శన్ రెడ్డి, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభ సంస్థ బోయిని వెంకటస్వామి విద్యార్థులతో తమ యొక్క స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను పంచుకున్నారు.

జయశంకర్ వార్త

## కిసాన్ కపాస్ యాప్ పై రైతులకు అవగాహన సదస్సు

**టేకుమట్ల అక్టోబర్ 21 ప్రభాతవార్త:**



టేకుమట్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో కిసాన్ కాపాస్ యాప్ పై మంగళవారం మండల వ్యవసాయ అధికారి కళ్యాణి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కళ్యాణి మాట్లాడుతూ. కిసాన్ కాపాస్ యాప్ అనేది పత్తి రైతులకు ఉపయోగపడే స్మార్ట్ ఫోన్ అప్లికేషన్, దీని ద్వారా మధ్యవర్తుల దోపిడీని నివారించి. రైతులు పండించిన పత్తిని విక్రయించడానికి, స్లాట్ లను బుక్ చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ యాప్ లో నమోదు చేసుకున్న రైతులను మాత్రమే సి సి ఐ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. యాప్ డౌన్లోడ్ చేసుకున్నా రైతులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడ నా తమ పత్తిని అమ్మిన మద్దతు ధర పొందవచ్చు అన్నారు. రైతులు ఈనెల 24 తేదీలోపు యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. రైతులు తమ సెల్ ఫోన్లలో ప్లే స్టోర్ లోకి వెళ్లి డౌన్లోడ్ చేసుకొని సంబంధిత సెల్లుకు ఓటిపి వస్తుంది తద్వారా తమ ఆధార్ కార్డు, పాస్ ఫోటోడౌన్లోడ్ చేసుకోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏ మార్కెట్ నైనా ఎంపిక చేసుకోవచ్చు. అనువర్యా కారణాలవల్ల మార్కెట్ కు వెళ్లనుచో 24 గంటల లోపు స్లాట్ ను రద్దు చేసుకునే అవకాశం ఉన్నది. కౌలు రైతులు పత్తి అమ్మడం కొరకు వ్యవసాయ విస్తీర్ణ అధికారి దగ్గర నమోదు చేసుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**భూపాలపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

భూపాలపల్లి మునిసిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి 50 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను మంజూరు చేసిన సందర్భంగా మంగళవారం భూపాలపల్లి అంబేద్కర్ విగ్రహం దగ్గర భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై ముఖ్య మంత్రి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లిని ఒక ఆధునిక మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు అని ఈ నిధులతో రోడ్లు, కాలువలు, తాగునీటి సౌకర్యాలు, పట్టణ సౌందర్య వృద్ధికి, జయశంకర్ జంక్షన్, అంబేద్కర్ జంక్షన్, ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్, హనుమాన్ జంక్షన్ వెడల్పు,పలు అభివృద్ధి పనులు మరియు అమృత్సర్ స్కీం కింద 23 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా భూపాలపల్లి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ భవనానికి ఐదు కోట్ల రూపాయలు, గిరిజన భవనానికి కోటి రూపాయలు వెచ్చించామని తెలిపారు.ఈ నిధులు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, పి.సి.సి సభ్యులు చల్లూరి మధు గారు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దేదీపా కాంతులతో ఘనంగా దీపావళి వేడుకలు

**-రంగురంగుల పూలు, మామిడి తోరణాలతో అలంకరణ**

**-కేదారాశ్వేర వ్రతాలు, నోములు నోచుకున్న భక్తులు**


**-లక్ష్మీ పూజలతో సిరిసంపదలు కలుగుతాయనే నమ్మకం**

**-నరకాసురుని సంహారంతో ఘనంగా దీపావళి వేడుకలు**

**-మోగిన పటాకుల ధరల మోత..!**

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో







జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా భోగి, దీపావళి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. రాత్రి సమయంలో ఇండ్ల ముందర దీపపు ప్రమిదలు అమర్చి మహిళలు దీపావళికి స్వాగతం పలికారు. ఇండ్లలో లక్ష్మీ పూజలు, కేదారేశ్వర పూజలతో ఇంటింటా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. టాపాసులు, బాణషం చాలు, కాకరవత్తులతో పిల్లలు, పెద్దలు సందడి చేశారు. దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలకేంద్రాలలోని ముఖ్య కూడళ్ల లో పూజాసామాగ్రి కొనుగోళ్లతో ఊపందుకున్నాయి. సోమ, మంగళ వారాలు దీపావళి సామాగ్రి కొనుగోళ్లతో కిటకిటలాడాయి. లక్ష్మీ పూజలతో సిరిసంపదలు వర్ధిల్లుతాయని భక్తులు ప్రగాఢ నమ్మకంతో ఇంటింటా కేదారేశ్వర వ్రతాలు, లక్ష్మీ పూజలను నిర్వహించారు. కాగా పటాకుల ధరలు అధిక ధరలతో మోత మోగాయి. ధరలు మాత్రం ఒక దుకాణంలో ఒక లాగా మరొక దుకాణంలో ఒకలాగా ఉండడంతో జనం ఇంత మోసం ఉంటుందా అని చర్చించుకుంటున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు మొరం తరలింపు

**రాజయ్య ఆరోపణలు అవాస్తవం**

**పాత ఫైల్ ఫోటోలతో మీడియాను తప్పుదోవ పట్టింపు**

**చిట్యాల, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

మండలంలోని కైలాపూర్ శివారు శాంతినగర్ ప్రాంతం నుండి ఇసుక దందా కొనసాగిస్తున్నారని ఆరోపిస్తూ తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులు మొరం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. మండలానికి చెందిన లబ్ధిదారులకు మాత్రమే మోరాన్ని పోయడం జరుగుతుందని స్పష్టం చేశారు. పాత ఫైల్ ఫోటోలను పోస్ట్ చేస్తూ మీడియా ప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మండల ప్రజల అవసరాల కోసం మొరం వాడుతున్నాము తప్ప ఇతర మండలాలకు, జిల్లాలకు తరలించడం లేదని ఈ విషయాన్ని ఆయన గమనించాలని సూచించారు. మామూళ్ల కోసం కాంగ్రెస్ నాయకులపై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు. కాంగ్రెస్ అధికార పార్టీ నాయకులందరూ జవాబుదారీగా ఉంటారని, వాస్తవాలనుగ్రహించి, ఆరోపణలు చేయడం మంచిదని హితవు పలికారు.

## చిట్యాల లో ఘనంగా దీపావళి పండుగ ఉత్సవాలు

**చిట్యాల, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**



మండలంలో దీపావళి పండగ ఉత్సవాలను ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. తమ ఆరాధ్య దైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబాలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో విరాజిల్లాలని వేడుకున్నారు. అనంతరం మహిళలు, పిల్లలు బాణాసంచాలు పేల్చి ఆనంద ఉత్సవాలను జరుపుకున్నారు. మాజీ ఎంపీటీసీ కటుకూరి పద్మ నరేందర్ వేడుకల్లో పాల్గొని కాకర పుల్లలను కాల్చి కుటుంబ సభ్యులంతా వేడుకలు జరుపుకున్నారు.

## రైతులకు విత్తనాల పంపిణీ ప్రభుత్వ లక్ష్యం

**కొడకండ్ల, అక్టోబరు 21 ప్రభాతవార్త :**



కొడకండ్ల మండలకేంద్రంలో రైతు వేదిక ప్రాంగణంలో జాతీయస్థాయిలో అమలవుతున్న జాతీయ ఆహార భద్రత, పోషణ మిషన్, జాతీయ నూనెగింజల మిషన్ కార్యక్రమాల కింద రైతులకు విత్తనాలను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డీ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమంకోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, వివిధ పథకాల ద్వారా రైతులకు మద్దతుగా నిలుస్తుందన్నారు. రైతులు పండించే ప్రతీగింజకు విలువ దక్కేలా చర్యలు తీసుకుంటామని యశస్విని రెడ్డి హామీఇచ్చారు. నాణ్యమైన విత్తనాల పంపిణీతో పాటు వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా దిగుబడులు పెంచడం లక్ష్యమని తెలిపారు. అలాగే రైతులు ఈ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, మద్దతు ధరలు, సాంకేతిక సాయం ద్వారా తమ వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఏఎంసి వైస్ చైర్మన్ సాయికృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ సభ్యులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**నర్మెట, అక్టోబరు 21 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రానికి చెందిన పాల వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా, మృతుని కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించిన మున్నూరు కాపు సంఘం మృతుని తల్లి గాలెమ్మకు రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జంగిటి అంజయ్య, ఉపాధ్యక్షుడు బత్తుల కరుణాకర్, ప్రధాన కార్యదర్శి చల్ల మల్లయ్య, కోశాధికారి పోతిరెడ్డి శ్రీధర్, సభ్యులు బత్తుల నరేందర్, జంగిటి దామోదర్, దేవలపల్లి రామ్‌రెడ్డి, దేవలపల్లి ప్రతాపరెడ్డి, చల్ల ఆగయ్య, చల్ల నరసయ్య, చల్ల కిష్టయ్య ఉన్నారు.



# యువత నేతాజిని ఆదర్శంగా తీసుకోవాలి

**-బిసి సంక్షేమ సంఘం**

**రాష్ట్ర కార్యదర్శి రామరాజు**

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



నేటి యువత ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించిన నేతాజి సుభాష్‌చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. మంగళవారం నేతాజి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, వివేక్ ఆధ్వర్యంలో నిర్వహించిన 81వ రాష్ట్రీయ ఆజాద్ హింద్ ఫౌజ్ దివాస్ వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజి బ్రిటిష్ వారిని ఎదుర్కొని స్వాతంత్ర్యం సాదించాలంటే యుద్ధమే మార్గమని నమ్మిన వ్యక్తి అని, రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీ, జపాన్ వంటి దేశాలతో మైత్రి కుదుర్చుకొని భారత స్వాతంత్ర్యానికి నిస్వార్ధంగా కృషిచేశాడన్నారు. 1943అక్టోబర్21న నేతాజి దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించి ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సింగపూర్‌లో జెండాను ఆవిష్కరించిన మహనీయుడని కొనియాడారు. నేతాజి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ప్రభుత్వపు మొదటి ప్రధాని అని, రక్షణ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారన్నారు. నేతాజికి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, వివేక్, లక్ష్మినారాయణ, శ్రీనివాస్, రఘు, విశ్వనాథం, సురేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, వెంకటస్వామి, నరేష్, వెంకన్న, మాస్టర్ ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## యువత రాజకీయాల్లోకి రావాలి

**-నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్**

**బయ్యారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



దీర్ఘకాలిక లక్ష్యాలతో యువత రాజకీయాల్లోకి రావాలని బయ్యారం మండల కేంద్రానికి చెందిన ఇల్లందు నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ యువతకు సూచించారు. విద్యార్ధువంతులు సైతం రాజకీయాల్లోకి వస్తున్నారని ఇది స్వాగతించాల్సిన విషయం అన్నారు. ఎన్నికలప్పుడే కష్టపడితే రాజకీయాల్లో రాణించలేమన్నారు. ప్రజాప్రతినిధులకు సెలవులు ఉండవని, నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటేనే ప్రజలు ఆదరిస్తారని ఇదే లక్ష్యంతో పనిచేసి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా సక్సెస్ అయ్యానని తెలిపారు. రాజకీయాల్లో పదవులతో వ్యక్తిత్వం పెరుగదని, అభిప్రాయపడ్డారు. చేసిన అభివృద్ధి పనులతో పాటు మన ప్రవర్తన ప్రజలతో నడుచుకునే విధానంతో గుర్తింపు లభిస్తుందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో యువత పాత్ర మరువలేనిదని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పోటీ చేయాలని సూచించారు. గత కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను లోటు బడ్జెట్ ఉన్నా నెరవేరుస్తూ ముందుకు వెళ్తుందన్నారు. ఆదాయ వనరులు పెంచుకోవడంలో సీఎం రేవంత్‌రెడ్డి అద్భుతమైన పాలన దక్షతతో రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నారన్నారు.

## పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పించిన ఎమ్మార్పిఎస్

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**




విది నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు ఎమ్మార్పిఎస్ తరుపున జోహార్లు అర్పిస్తున్నట్లు ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య తెలిపారు. మంగళవారం మున్సిపాలిటిలోని కేటిఆర్ కాలనీలో పోలీస్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరికి పోలీస్ వారు మాత్రమే అండగా ఉంటారని అలాంటి వారి త్యాగాలను మరువకుండా ప్రతి ఒక్కరు జోహార్లు అర్పించాలని పిలుపునిచ్చారు. పులి శ్రీను, దేవి, ఉపేందర్, రాధ, అంజయ్య, సుభద్ర, జయ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభ సన్నాహక సమావేశం



**గార్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ రాష్ట్ర మహాసభలు ఈ నెల 24,25తేదీల్లో జరుగనున్న నేపథ్యంలో మంగళవారం గార్ల సిఐటియు కార్యాలయంలో సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్, కందునూరు శ్రీను, బండ్ల అప్పిరెడ్డి, పిడమర్తి దాసు, దస్తగిరి, శోక్, బద్రి, వీరస్వామి, కుమార్, అరవింద్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

**చిన్నగూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



మండలకేంద్రానికి చెందిన నీలం శంకరయ్య కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమానాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆయన మాట్లాడుతూ న్యాయపరంగా తన అన్నదగ్గర కొనుగోలు చేసిన భూమిని తన చెల్లెలు కొడుకు యామమాటలు చెప్పి దొంగచాటుగా రిజిస్ట్రేషన్ చేయించున్నాడని ఆరోపించాడు. న్యాయం చేయాల్సిన అధికారులు తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే జిల్లా ఎస్పి న్యాయవిచారణ చేపట్టాలని లేనియెడల ప్రజా సంఘాలతో కలసి పోరాటం చేస్తామని హెచ్చరించాడు. మంగిలాల్ నాయక్, బాలునాయక్, శ్రీనునాయక్, తిరుపతినాయక్, శంకర్, కిషన్, నరేష్, విజేందర్, రాము, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**బయ్యారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ తెలిపారు. మండలంలోని కొత్తపేట, గంధంపల్లి, బాలాజిపేట గ్రామాల్లో నూతన అంగన్వాడి భవనాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. బయ్యారం, జగ్గుతండా, వెంకట్రాంపురం, గ్రామాల్లో సైడ్ డ్రైనేజి నిర్మాణాలకు శంకుస్థాపన, నామలపాడు, కొత్తపేట, గంధంపల్లి, జగ్గుతండా, బాలాజిపేట, వెంకట్రాంపురం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. నామలపాడు గ్రామపంచాయతీ పరిధిలో రైతుల కోసం 33/11కెవి 32లక్షల వ్యయంతో నూతన విద్యుత్ లైన్ పనులను ప్రారంభించాడు. ఈ కార్యక్రమంలో మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నరేందర్, శ్రీనివాస్, వెంకటపతి, శ్రీను, నాగరాజు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి భక్తిశ్రద్ధలతో పూజలు.. వ్రతాలు

**నర్మెట, అక్టోబరు 21 ప్రభాతవార్త :**

నర్మెట మండల ప్రజలు దీపావళి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం తెల్లవారుజామునే మంగళహారతులు, తలంటు స్నానాల అనంతరం లక్ష్మీపూజలు నిర్వహించి టపాసులు పేల్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మంగళవారం నిర్వహించుకుని నూతనంగా పెళ్లిఅయి అత్తవారింటికి వచ్చిన అల్లుళ్లకు కానుకలు సమర్పించారు. మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన శివాలయ ప్రాంగణంలో కమిటీ అధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించి బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీలలో గ్రామపంచాయతీ సిబ్బంది బాణాసంచా పేల్చిసంబరాలు చేసుకున్నారు.



## అంబరాన్నంటిన దిపావళి సంబరాలు

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లాలో సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలు, పెద్దలు, చిన్నారులు ఉదయాన్నే లేచి తలంటు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించారు. వివిధ రకాల పూలు, విద్యుత్ కాంతులతో ఇండ్లను ప్రత్యేకంగా అలంకరించారు. తులసి మొక్కతో పాటు లక్ష్మిదేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వేళలో తమతమ ఇండ్ల ముందర ఆకర్షణీయమైన ముగ్గులు వేసి దీపాలతో అలంకరించారు. చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా క్రాకర్లు కాల్చుతూ టపాసులు పేల్చుతూ ఆనందంగా గడిపారు. వివిధ పిండివంటలు చేసి ఆరగిస్తూ సంతోషంగా గడిపారు.

## సిటిజన్ సర్వేలో అందరు పాల్గొనాలి

**-డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్**

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్-2047 సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ పెర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్టం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్-2047 సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25తో ముగుస్తున్నందున డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణ.గౌ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించి ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు.

## కల్లుగీత కార్మిక సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

నరసింహుల పేట అక్టోబర్ 21 ప్రభాత వార్త



నర్సింహులపేట మండల కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీని మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ఏకాగ్రంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా డొనకాని రామన్న ప్రధాన కార్యదర్శిగా చిర్ర సతీష్ ఉపాధ్యక్షులుగా గుండ గాని వెంకన్న కోశాధికారిగా దొంతు రామ్మూర్తి సహాయ కార్యదర్శిగా చెలమల్ల వెంకన్న గౌరవ అధ్యక్షులుగా చలమల్ల యాదగిరి సోషల్ మీడియా కన్వీనర్ గా కోల యాకయ్య ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామన్న మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కల్లు గీత కార్మిక సంఘం హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌనీ వెంకన్న మోహన్ గౌడ్ జంపన్న సీతారాములు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## దేశం కోసం ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందుండి సేవ చేసేవారే పోలీసులు

నరసింహుల పేట అక్టోబర్ 21 ప్రభాతవార్త



దేశం కోసం ప్రజల కోసం నిత్యం సేవ చేసేవారు పోలీసులు అని ప్రజా సంఘాలు వివిధ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్థానిక చౌరస్తా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ద్వారా ర్యాలీ నిర్వహించి అనంతరం విధి నిర్వహణలో అమరులైన పోలీస్ వీరులందరికీ ఈ దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించి అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల బాధలు తమవిగా భావించి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రతిక్షణం ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే కనిపించే భగవంతుని రూపమే పోలీసులని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జి రమేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు మందుల యాకూబ్ జగదీశ్వర్ బండి రమేష్ నాగన్న శ్రీ పాల్ దిలీప్ అనిల్ వెంకన్న పోలీస్ సిబ్బంది రవికుమార అజిత్ ప్రవీణ్ మహేష్ జోగేందర్ మమత ఉషశ్రీ నయీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా దీపావళి సంబరాలు

తొర్రూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా కోలాహలంగా దీపావళి వేడుకలు జరిగాయి. పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటిల్లిపాది ఒక్కచోట చేరి ఉత్సాహంగా టపాసులు పేల్చారు. దివ్వెల వెలుగుల్లో లోగిళ్లు మెరిశాయి. దీప కాంతుల వెలుగుల్లో తొర్రూరు పట్టణం, గ్రామాలు కళకళలాడాయి. పండుగను పురస్కరించుకొని మహిళలు తమ తమ ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు. వ్యాపార, వాణిజ్య సంస్థల సముదాయాల్లో భక్తిశ్రద్ధలతో లక్షీ ్మ పూజలు నిర్వహించారు. దీపావళిని పురస్కరించుకొని మండలవాసులు ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

## అర్హులైన నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

### ప్రజా ప్రతినిదులు అధికారులు స్పందించాలి

తొర్రూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆరు నెలల నుండి గోపాలగిరి రోడ్డులో నిర్మించిన ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని చేస్తున్న పోరాటం ప్రజా ప్రతినిధులకు అధికారులకు కనిపించడం లేదా అని... పది రోజులుగా ఇల్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ లో ఉంటున్నా కూడా స్థానిక ఎమ్మెల్యే అధికారులు స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న విమర్శించారు. మంగళవారం డబుల్ బెడ్ రూమ్ ల వద్ద సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకుండా రెండు సంవత్సరాలు కాలయాపన చేసిందని ఆ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు వస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇండ్లను పంపిణీ చేయకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు. కోట్లు ఖర్చుపెట్టి గత ప్రభుత్వం నిర్మించింది నిరుపేదలకు పంచకుండా కోట్ల రూపాయలను వృధా చేస్తుందని విమర్శించారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి ఇల్లు లేని నిరుపేదలు గృహప్రవేశాలు చేసుకొని ఇండ్లలో ఉంటున్న వారికి వెంటనే పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. లేనియెడల శాంతియుతంగా చేస్తున్న పోరాటాన్ని అన్ని ప్రజా సంఘాలను కుల సంఘాలను ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య దొనుక దర్గయ్య,, నాయకులు తిమ్మిడి రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ శోభ, వరలక్షి ్మ, శమీన, అమీన, అరుణ, భవాని, శ్రీలత, ధర్మన్న, అఖిల్, రేణుక, నాగమణి, మంజుల, రాధ, వసంత, కరుణ ప్రజా గాయకుడు గిద్దె రామ నరసయ్య, ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులు వినీత, మల్లయ్య, సాయిలు, సతీష్, రెడ్డబోయిన నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దీపావళి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దీపావళి పండుగ సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రం తో పాటు మండలం లో నీ అన్ని గ్రామాలలో దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొత్తగా పెళ్ళైన దంపతులు దీపావళికి అత్తగారింటికీ వచ్చి దీపావళి వేడుకల లో పాల్గొన్నారు. మండలం లోని పలు గ్రామాలలో సోమ ,మంగళవారాలలో రెండు రోజులపాటు కేదారేశ్వర వ్రతం నిర్వహించారు. అందరిని చల్లంగా చూడాలని కోరుకున్నారు. అలాగే వ్యాపారస్తులు తమ దుకాణాల లో లక్షీ పూజలు నిర్వహించి బాణసంచాలు కాల్చారు. ఆలయాలలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లలు, మహిళలు, యువతీయువకులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.




## ఎంపిటీసిగా అవకాశం కల్పించాలి

నెల్లికుదురు, అక్టోబర్ 21, ప్రభాతవార్త



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల కేంద్రం నెల్లికుదురు ఎంపిటీసి ఎస్సీ మహిళలకు కేటాయించినందున, కాంగ్రెస్ పార్టీలో నిబద్దతతో సామాన్య కార్యకర్తగా, మైనార్టీ సెల్ నాయకునిగా పార్టీబలోపేతం కోసం కృషి చేస్తున్న తమకు ఎమ్మెల్యే డా. మురళీనాయక్, ఎంపి బలరాంనాయక్ల అశీ స్సులుంచి ఎంపిటీసిగా అవకాశం కల్పించాలని ఎచ్ మైబాఅజ్జు తెలిపా రు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ....ఎన్నికలేవైనా పార్టీకో సం, పార్టీ టికేట్ ఇచ్చిన వారికోసం సంవత్సరాలుగా కష్టపడ్తూ, గెలిపించుకుంటున్నామన్నారు, ఎమ్మెల్యే డా. మరళీనాయక్, ఎంపి బలరాం నాయక్ల గెలుసుకోసం తీవ్రంగా శ్రమించామన్నారు. నెల్లికుదురు ఎంపిటీసి టికేట్ ఎస్సీ మహిళలకు కేటాయించడం తమకు ఓ అవకాశంగా, ఓ అదృష్టంగా భావిస్తున్నామని, ఎమ్మెల్యే, ఎంపిల అశీస్సులు, దీవెనలతో తమకు ఎంపిటీసిగా పోటీచేయడానికి పార్టీ పరంగా అవకాశం కల్పించాలని వినయపూర్వకంగా వేడుకుంటుమన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షునికి పలువురి పరామర్శ

ఇనుగుర్తి అక్టోబర్ 21 ప్రభాతవార్త




మహబూబాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు తల్లి శ్రీమతి వల్లబు లక్షి ్మ ఇటీవల అకాల మృతి చెందగా ఇనుగుర్తి మండలంలోని జిల్లా నాయకులు వారి స్వగృహం కేసముద్రం లో కలిసి వల్లభు లక్షి ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి వెంకటేశ్వర్లు కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేశారు పరామర్శించిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు నేతాజీ, జిల్లా నాయకులు భోగ అనిల్, ఇనుగుర్తి మండల ప్రధాన కార్యదర్శి కామినేని బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## పంటల సాగులో మేలుకోవలు పాటిస్తే అధిక దిగుబడులు

### మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్

నరసింహుల పేట అక్టోబర్ 21 ప్రభాతవార్త

పంటల సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే పంట మేలుకోవలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ రైతులకు సూచించారు మంగళవారం మండలంలోని జయపురం బాసు తండా బక్కతండ గ్రామాలలో వరి మొక్కజొన్న పంటలను పరిశీలించి అనంతరం పత్తి పంట సాగు చేసిన రైతులు ప్రభుత్వం పరికటించే మద్దతు ధర కోసం రైతులు అమ్ముకోవాలంటే తప్పనిసరిగా నూతనంగా ప్రవేశపెట్టిన కాపాస్ కిసాన్ యాప్ రైతుల వివరాలను నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు రావుల శీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఛలో మానుకోట జయప్రదం చేయాలి

*గూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

జన్మ హక్కుల ధర్మ యుద్ధం పేరుతో వచ్చే నెల 9న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఆదివాసీల భారీ ర్యాలీ, బహిరంగ సభలకు పెద్దెత్తున ఆదివాసీలు తరలివచ్చి విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడిగె నాగేశ్వర్‌రావు కోరారు. ఈమేరకు మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో మంగళవారం ఛలో మానుకోట వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చిన సుగాలి బంజార కులాలలను ఆ జాబితా నుండి తొలగించాలని అన్నారు. జిఓ నం.3తో పాటు 29 శాఖల జిఓలను



చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు తాటి సునీల్, పడిగ నగేష్, రాజేష్, వీరస్వామి, పూనెం ఎర్రయ్య, ఎట్టి రమేష్, బుర్క వెంకన్న, వెంకటేష్, సంతోష్, ప్రవీణ్, రాకేష్ పాల్గొన్నారు.

## శివాలయంలో కార్తీకమాసారంభ వేడుకలు

*గూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



గూడూరులోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయంలో మంగళవారం పవిత్ర కార్తీకమాసారంభ వేడుకలను నిర్వహించారు. కార్తీకమాసం ఆద్యంతం ఈ ఆలయంలో ప్రత్యేక నిత్యపూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. కార్తీకమాస వేడుకల ప్రారంభ సూచకంగా ఆకాశదీపావిష్కరణ చేసారు. ఈ సందర్భంగా భక్తుల సమక్షంలో ఆకాశదీపానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు ఆకాశదీపాన్ని ఆలయ ధ్వజస్థంభంపై ఆవిష్కరించారు. కార్తీకమాసం చివరిరోజు వరకు ఈ ఆకాశదీపాన్ని ప్రతినిత్య ఆవిష్కరిస్తారు. కార్తీకమాసోత్స వాల నేపథ్యంలో ఆలయాన్ని రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు. తొలిరోజు కార్యక్రమంలో ఆలయ అర్చకులు భానుప్రకాష్‌శాస్త్రి, పాండేతో పాటు బీరం సురేందర్‌రెడ్డి, మాదాసి రమేష్, సమ్మెట కొమ్మాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి ఇంట్లో దీపావళి సంబరాలు

*పరకాల అక్టోబర్ 21 (ప్రభాతవార్త)*



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజల జీవితాల్లో చీకట్లు పోయి వెలుగులు నిండాలని ఆయన భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా....చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా,దుష్ట శక్తులపై,దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతీ ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని ఆకాంక్షి ంచారు.నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని,ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని అభిలషించారు.

## ఎంపీడీవో ను సన్మానించిన బి ఆర్ ఎస్ నాయకులు



*హసన్ పర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

.హసన్ పర్తి మండల అభివృద్ధి అధికారిక నూతనంగా విధుల్లో చేరిన సుమన వాణి ని మండలానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు చాతల్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఎంపీడీవోను సన్మానించిన వారిలో బి ఆర్ ఎస్ యూత్ నాయకుడు సౌరం శరత్, కొయ్యడ నవీన్ లు ఉన్నారు.

## నింగినంటిన దీపావళి

*పరకాల అక్టోబర్ 21( ప్రభాత వార్త )*



దీపావళి సంబురాలను పరకాల డివిజన్ వ్యాప్తంగా సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చెడుపై మంచిని సాధించిన విజయానికి సూచికగా, మహిళా శక్తికి ప్రతిరూపంగా, అజ్ఞానమనే చీకటిని పారద్రోలి, విజ్ఞాన్ని ప్రసాదించాలని, సిరి సంపదలు కలగాలని కోరుకు ంటూ ప్రజలు ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో దీపావళిని పురస్కరించుకొని పండుగ సందర్భంగా ఇండ్లు, వాణిజ్య, వ్యాపార సముదాయాలను విద్యుత్ దీపాలతో, బంతి పువ్వులతో అలంకరించి లక్ష్మీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా పటాకులు కాల్చి ఆనందం పంచుకున్నారు.వెలుగు జిలుగుల దీపావళి పండుగను పరకాల పట్టణ ప్రజలు సోమవారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి. ఉదయాన్నే ఇళ్ల ముంగిళ్లను శుభ్రం చేసి మామిడి తోరణాలు, అరటి ఆకులు, బంతిపూల మాలలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఇంటిల్లిపాదీ స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించారు.ఆలయాలకు వెళ్లి పూజలు చేయడంతోపాటు ఇళ్లలోనూ లక్ష్మీ దేవిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా ఆలయాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఈత చెట్టు విరిగి గీత కార్మికుడికి గాయాలు

*పరకాల అక్టోబర్ 21 (ప్రభాత వార్త)*



ప్రమాదవశాత్తు ఈత చెట్టు విరిగి పడి గీతకార్మికుడికి తీవ్రగాయాలైన ఈ ఘటన మంగళవారం పరకాల పట్టణంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన మోడం మహేందర్ గౌడ్ అనే కల్లుగీత కార్మికుడు ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు విరిగి కిందపడిపోయాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న తోటి గీత కార్మికులు వెంటనే పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. కాలు, వెన్నుముక విరిగడంతో శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు తెలిపారు. భవిష్యత్తులో గీత కార్మిక వృత్తిని కొనసాగించడం కష్టం అవుతుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## ప్రపంచ అయోడిన్ లోపం దినోత్సవం

అక్టోబర్ 21 కాజిపేట్ మండల(ప్రభాతవార్త)

టేకులగూడెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,ప్రపంచ అయోడిన్ లోపం దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటారు. మానవ ఆరోగ్యానికి అయోడిన్ ప్రాముఖ్యత మరియు దాని లోపం వల్ల కలిగే సమస్యల గురించి అవగాహన పెంచడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం. ఈ రోజున, ప్రజలకు అయోడిన్ యొక్క అవసరాన్ని తెలియజేయడానికి వివిధ ఆరోగ్య సంస్థలు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఏ.ఎన్.ఎం పోలేపాక.లావణ్య మాట్లాడుతూ,ముఖ్య ఉద్దేశ్యం: అయోడిన్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం మరియు అయోడిన్ లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలనునివారించడం.అయోడిన్ ప్రాముఖ్యత: అయోడిన్ థైరాయిడ్ హార్మోన్ల,ఉత్పత్తికి అవసరం,ఇది జీవక్రియ మరియు శారీరఎదుగుదల, ముఖ్యంగా మెదడు అభివృద్ధికి చాలాముఖ్యం.అయోడిన్ లోపం ప్రభావాలు: అయోడిన్ లోపం వల్ల గాయిటర్, మానసిక బలహీనత మరియు ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి.నివారణ: అయోడిన్ భర్తీ అనేది అయోడిన్ లోపం రుగ్మతలను (ఐ.డి.డి) నివారించడానికి విజయవంతమైన మార్గం.అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ మాతంగి.స్వరూప ,ఆర్ పి,సందెల.లలిత,సోంపల్లి.ప్రేమలత,మంద.సూర్యప్రకాష్,గ్రామంలోని తదితరులు పాల్గొన్నారు




## కిరాణా షాప్ లో చోరీ

*....కేసముద్రం,అక్టోబర్ 21, ప్రభాతవార్త....*

.. కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం స్టేషన్ పరిధి లో "మా చాముండా" కిరాణా షాప్ నందు అక్టోబర్ 20 న గుర్తు తెలియని దొంగలు అర్ధ రాత్రి సుమారు 01:00 గంటలకు షాప్ తాళాలు పగులగొట్టి షాప్ లోకి ప్రవేశించి సిగరెట్ కాటన్ బాక్స్ లు,మరికొన్ని కిరాణాసామాన్లను,10 వేల రూపాయల చిల్లర నగదును దొంగలించుకు పోయారని ,షాప్ లో ఉన్నసి సి టి వి కెమెరాలను కుడా ధ్వంసం చేశారని పోయిన వాటి విలువ మొత్తం రూ.1,80,000 ఉంటాయని షాప్ యజమాని దేవాశి పెరాజారాం ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కేసముద్రం ఎస్ ఐ కె. క్రాంతి కిరణ్ తెలియజేసారు.

## ఊరూరా దీపావళి సంబురాలు

*గూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



దీపాల పండుగ దీపావళి వేడుకలను మండలంలో రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించుకున్నారు. లక్ష్మీపూ జలు, కేదారేశ్వర వ్రతాలు జరుపుకొని ఇంటింటా దీపాల దొంతరలను పేర్చారు. పలుచోట్ల రంగురంగుల విద్యుత్‌దీపాలతో గృహాలను అలంకరించుకున్నారు. రెండు రాత్రులు బాణాసంచా పేల్చి వెలుగులు విరజిమ్మారు. ఉదయం వేళల్లో ఆలయాలకు వెళ్లి ఇష్ట దేవతలకు పూజలు చేసారు. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నరకాసుర సంహార కార్యక్రమం నిర్వహించారు. నరకాసురుడి కటౌట్‌ను బాణాసంచాతో పేల్చి సంబురాలు జరుపుకున్నారు. గ్రామస్తులు ఈ వేడుకను తిలకించారు.

## జలపాతం వద్ద జన సందడి

*గూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



పండుగ వేళ మండలంలోని సీతా నాగారం శివారు కొమ్ములవంచ అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాద జలపాతం వద్ద మంగళవారం జనం సందడి చోటు చేసుకుంది. ఆదివారం కురిసిన భారీ వర్షానికి జలపాతానికి సంబంధించిన వరద ఉధృతి పెరగడంతో జలపాత ఉరవడి కూడా పెరిగింది. కాగా దీపావళి పండుగల సంబురాల వేళ రెండు రోజులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన సందర్శకులు జలపాతం అందాలను ఆస్వాదించారు. సుమారు 50 అడుగుల ఎత్తు నుండి పడుతున్న జలధార కింద కేరింతలతో జలకాలాడారు. జలపాతం ప్రాంతానికి చుట్టూ ఉన్న పచ్చని ప్రకృతి అందాలను తిలకించి పులకించిపోయారు.

## శ్రీ యోగా షిరిడి సాయిబాబా మందిరంలో దీపోత్సవం

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్21(ప్రభాత వార్త)*

సాయిబాబా మందిరంలో దీపోత్స వ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగ పురస్కరించుకొని మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో 350 దీపాలను వెలిగించి వారి కోరికలు నెరవేరాలని సాయిబాబాను వేడుకొన్నారు. అదే విధంగా జాజిరెడ్డిగూడెం మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు దీపావళి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఇంటి ముందర దీపాలు వెలిగించి బాణాసంచా కాలుస్తు ఉత్సాహంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గిరి, సాయిరాం భక్తులు పాల్గొన్నారు.



# కార్తీకం..కమణీయం...

-నేటి నుండి కాళేశ్వరంలో కార్తీక శోభ..
-శివకేశవులకు ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం
-నెల రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు
-ఆలయంలో లక్ష బిల్వార్చనలు ప్రత్యేకం..
-శివనామస్మరణతో మారు మ్రోగనున్న కాళేశ్వరాలయం..
-కార్తీక మాసంలో భక్తులకు త్రివేణి స్నానం పుణ్యఫలం
-ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు
-సుదూర ప్రాంతాల నుండి భక్తుల రాక..

మహదేవపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త






శివకేశవులకు ప్రీతిపాత్రమైన మాసం కార్తీకమాసం. ఈసందర్భంగా భక్తులు నెల రోజుల పాటు పలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో నేటి నుండి కార్తీక శోభ సంతరించనుంది. కార్తీక మాసం సందర్భంగా లక్ష బిల్వార్చన పూజలు ప్రత్యేకంగా నిలుస్తాయి. కార్తీక మాసంలో భక్తులకు త్రివేణి సంఘమ గోదావరి నది స్నానం పుణ్యఫలంగా భావిస్తారని అందుకుగాను భక్తులు కార్తీక మాసంలో సుదూర ప్రాంతాల నుండి భక్తులు స్వామి వారి దర్శనానికి, త్రివేణి సంఘమ గోదావరి నది స్నానానికి వస్తుంటారని తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయ అధికారులు భక్తులు సుదూర ప్రాంతాల నుండి స్వామి వారిని దర్శించుకుంటారని భావించి ముందస్తుగా ఏర్పాట్లను చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీపావళి తరువాతి రోజు నుంచే కార్తీక మాసం మొదలవుతుందని, శివకేశవులకు ప్రత్యేక ఆరాధన సమయంగా హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్ర మాసంగా పరిగణించబడుతుందని పలువురు తెలిపారు.

-కార్తీక మాసం ఆరంభం, ముగింపు తేదీలు :

ప్రారంభం అక్టోబర్ 22, 2025(పాడ్యమి తిథి), ముగింపు నవ్వర్ 20, 2025(అమావాస్య రోజు)

-కార్తీక మాసం ప్రాముఖ్యత..

స్కంద పురాణం ప్రకారం, 'కార్తీకమాసానికి సమానమైన మాసము లేదు. శ్రీ మహావిష్ణువుకి సమానమైన దేవుడు లేడు' అని చెప్పబడింది. ఈనెలలో శివుడు యోగ స్థితిలో ఉన్న భక్తులను ఆశీర్వదిస్తాడని, విష్ణువు యోగనిద్ర నుండి మేల్కొంటారని పురాణాలు పేర్కొన్నాయి. వదీపారాధన, తులసి పూజ, గంగా స్నానం, వ్రతాలు, ఉపవాసాలు, వనభోజనాలు వంటి ఆచారాలకు కార్తీక మాసంలో ప్రత్యేక పుణ్య ఫలాలు లభిస్తాయని నమ్మకం. కార్తీక సోమవారం శివారాధనకు ప్రముఖమైన రోజు. ఏకాదశి, పౌర్ణమిన దీపోత్సవాలు, గంగా పూజలు జరుపుతారు. దేవ్ దీపావళి, ఉసిరి పూజ, తులసి కళ్యాణం వంటి పండుగలు కూడా ఈమాసంలో జరుగుతాయని తెలిపారు.

-భక్తి ఆచారాలు..

ప్రతి ఉదయం సూర్యోదయానికి ముందు కార్తీక స్నానం చేయడం పాప పరిహారకమని నమ్మకం. ఇంట్లో లేదా ఆలయాలలో దీపాలు వెలిగించడం, తులసి, విష్ణు పూజ చేయడం శాశ్వత పుణ్యాన్ని ప్రసాదిస్తుంది అని ప్రగాఢ నమ్మకంగా భావిస్తారని తెలిపారు. అందువల్ల అక్టోబర్ 22నుండి అనగా నేటి నుండి నవంబర్ 20వరకు సాగే ఈ కార్తీక మాసం భక్తి, దీపారాధన, వ్రతాలు, పుణ్యకార్యాలకు అత్యంత శ్రేష్ఠమైన కాలంగా భక్తులు అనాధి నుండి ఆచరిస్తున్నారు.



## ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా దిక్సూచి

- హెల్త్‌కార్డులో ఉన్న అన్ని పరీక్షలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

రఘునాథపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త :



ఉన్నతమైన విద్యతోపాటు పోషకాహార విలువలతో కూడిన ఆహారం, ఆరోగ్య పరిరక్షణ ముఖ్యమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.మంగళవారం రఘునాథపల్లి మండలంలోని కేజీబీవీని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ఆకస్మికంగా సందర్శించారు.ముందుగా స్టాఫ్ రిజిస్టర్‌ని కలెక్టర్ పరిశీలించి ఈరోజు హాజరైన టీచర్ల గురించి, సెలవు పెట్టిన వారి గురించి వివరాలను స్పెషల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కిచెన్‌లోకి వెళ్లి వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. తాజా కూరగాయలను మాత్రమే వాడాలని, అన్ని సరుకులు తగు పరిమాణంలో ఉండాలని సూచించారు. మెనూప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా రెసిడెన్షియల్ విద్యార్థులకు ఇచ్చిన హెల్త్ కార్డులో నమోదు చేసిన పరీక్షలకు అనుగుణంగా జరుగుతున్న హెల్త్‌క్యాంప్‌ను కలెక్టర్ పరిశీలించారు.ఇప్పటి వరకు ఎంతమంది విద్యార్థులకు పరీక్షలు జరిగాయని అడిగి వాటికి సంబంధించిన రిపోర్ట్‌లను కలెక్టర్ పరిశీలించారు.స్థానికంగా ఆసుపత్రిలో మెడికల్ అధికారులు అందుబాటులో ఉంటున్నారా, విద్యార్థులకు కావలసిన టాబ్లెట్లను ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. చివరగా పదవతరగతి క్లాస్‌లోకి వెళ్లి విద్యార్థుల తో పలుఅంశాల మీద కలెక్టర్ మాట్లాడారు. ఇప్పటి వరకు జరిగిన సిలబస్ గురించి, వివిధ టెస్ట్‌ల్లో వచ్చిన మార్కులను, ఏ విద్యార్థి ఏ సబ్జెక్ట్‌లో వీక్‌గా ఉన్నారు, మొదలగు అంశాల మీద కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మీరు బాగా చదివి పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మన జిల్లాకు మంచి పేరు వస్తుందని, ఇందుకు తగ్గట్టుగా ఒక లక్ష్యంపెట్టుకొని కష్ట పడాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణి కిషోర్, కేజీవీబీ హేమలత పాల్గొన్నారు.



## సొంత నిధులతో పూలే విగ్రహా ఏర్పాటుకు కృషి చేస్తా

మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ సిటి అక్టోబర్21 ప్రభాతవార్త



వరంగల్ నగరం లో ఉర్సుగుట్ట వద్ద జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూల్చివేసిన సంఘటనను నిరసిస్తూ స్థానిక బీసీ నాయకులతో కలిసి విగ్రహ స్థలాన్ని పరిశీలించిన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.అనంతరం నరేందర్ మాట్లాడుతూ ఒకవైపు బిసిల యొక్క ఉద్యమం కొనసాగుతుంటే మరొకవైపు దుండగులు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది.ఏవో కారణాలు చూపించుకుంటూ మొత్తానికి బిసిలను అణగదొక్కే ప్రక్రియ కొనసాగిస్తున్నారు.పూలే విగ్రహ కూల్చివేతకు కారకులు అయినా వారి పై పోలీసులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఇక్కడ జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణానికి కావాల్సిన ఖర్చు మొత్తం ఇస్తానని హామీ ఇచ్చారు. 32,33,39,40మరియు 41 డివిజన్ల అధ్యక్షులు, ఇన్చార్జీలు,బిసి సంఘం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తవ్వేన కొద్ది అవినీతి అక్రమాలు బట్టబయలు..!

-ఏడాదిగా కొనసాగుతన్న విద్యుత్ చౌర్యం..?
-వ్యవసాయ బోర్‌ను కమర్షియల్‌గా వాడుకొంటున్న వైనం
-పంచాయతీ అనుమతి లేకుండానే పెట్రోల్ బంకు నిర్మాణం..!?

మల్హర్‌రావు, అక్టోబర్ 21, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని హెచ్‌పి పెట్రోలు బంకు నిబంధనలు బేఖాతరు చేస్తు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం పెట్రోలు గన్ ట్యాంపరింగ్ చేయడం వినియోగదారుడు గమనించి నిలదీసిన విషయంపై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన విషయం విధితమే. ఇదే సమయంలో ఈ బంకులో వినియోగదారులకు అందించాల్సిన సేవలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపించాయి. ఇటు వినియోగదారులకే కుచ్చు టోపి పెడుతున్న నిర్వాకమే కాకుండా ఏకంగా విద్యుత్ అధికారులకు జలక్ ఇస్తూ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్లు బట్టబయలు అయ్యింది. పెట్రోల్ బంకు వినియోగానికి ఉచిత వ్యవసాయ కనెక్షన్ బోర్ నుంచి నీటిని ఓ ప్రత్యేక కుండిలో లిఫ్ట్ చేసి దాని ద్వారా గుట్టు చప్పుడు కాకుండా సింగిల్ ఫేస్ మోటార్ ద్వారా బంకు అవసరానికి వాడుకుంటున్నారు. పైకి కమర్షియల్‌కు అనుగుణంగా సోలార్ నెట్ మీటర్ క్యాటగిరి 2 కింద విద్యుత్తు కనెక్షన్ తీసుకుని వ్యవసాయ బోరు ద్వారా వాటర్ కుండి నుండి లిఫ్ట్ చేసి కమర్షియల్ అవసరాలకు వాడుకోవడం కొసమెరుపు. మీటరు ఉన్నప్పటికీ అది తిరగకుండానే నీటి కోసం వ్యవసాయ బోర్ నుంచి విద్యుత్తు వినియోగించుతూ ఏడాదిగా విద్యుత్ శాఖ అధికారులకే మస్కా కొడుతున్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో చూడాలి. ఇదిలా ఉండగా బంకు ఏర్పాటుకు ముందు టౌన్ ప్లానింగ్ అనుమతి తప్పనిసరి. అటు టౌన్ ప్లానింగ్ ఉందో లేదో తెలియదు కానీ గ్రామ పంచాయతీ నుంచి మాత్రం అధికారికంగా భవన నిర్మాణంకు అనుమతి లేకుండానే నిర్మాణం చేసి ప్రారంభించినట్లుగా తెలుస్తుంది. ఇప్పటికైన ఇటు పంచాయతీ, విద్యుత్ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.